# భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా భూ భారతి

## కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంపై రైతులు సంపూర్ణ అవగాహన ఏర్పరచుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సూచించారు. మంగళవారం నర్మెట మండలంలోని అమ్మాపూర్ రోడ్డులో గల కేఎస్ఆర్ గార్డెన్స్‌లో, అదేవిధంగా తరిగొప్పుల మండలంలోని రైతు వేదికలో భూ భారతి ఆర్ఓఆర్ చట్టంపై అవగాహన సదస్సులను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హాజరై మాట్లాడుతూ భూ సమస్యలు కలిగిన రైతులు ఏడాది కాలంలోపు భూభారతి పోర్టల్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. భూ సమస్యలను స్థానికంగానే పరిష్కరించుకునేందుకు తహశీల్దార్, రెవెన్యూ డివిజన్ అధికారికి, కలెక్టర్‌కు అధికారాలు కల్పించారని తెలిపారు. ఈ సదస్సులో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీవో గోపిరాం, తహశిల్దార్‌లు మహిపాల్‌రెడ్డి, రామానుజ చారి, అధికారులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.


# ప్రజాపక్షం

# జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట






## హసన్‌పర్తి ప్రధాన రహదారి నిర్మాణ పనులకు

# రెండు కోట్ల మంజూరు

### వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపిఎస్ అధికారి కెఆర్ నాగరాజు

**ప్రజాపక్షం/హసన్‌పర్తి :** వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు హనుమకొండ కరీంనగర్ ప్రధాన రహదారి లో హసన్‌పర్తి ఎమ్మార్వో ఎమ్మార్వో కార్యాలయం నుండి ఎల్లాపూర్ బ్రిడ్జి వరకువరకు చేపట్టే అభివృద్ధి పనులకు రెండు కోట్ల రూపాయలు మంజరూ అయ్యాయని తెలిపారు. మంగళవారం అసంపర్తి ప్రధాన రహదారిలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాద సంఘటన ప్రాంతాలను నాగరాజు నగర మేయర్ గుండు సుధారాణి,కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామి రెడ్డితో కలిసి పరిశీలించారు. రహదారిలో మూడు కిలోమీటర్ల మేర 3 కిలోమీటర్ల మేర ప్రమాద భరితమైన మూడ్ల మలుపులు ఉన్నాయని పేర్కొన్నారు. ఇటీవల కాలంలో 45 మంది రోడ్డు ప్రమాదంలో చనిపోగా మరో 50 మందికి

తరువాయి 2లో

## రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు విచారణ

# మే 25 వరకు పూర్తి

### కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు విచారణ ప్రక్రియ మే 25వ తేది వరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు విచారణ ప్రక్రియ, మండలస్థాయిలో విచారణ టీముల ఏర్పాటుపై ఎల్డిఎం, డిఆర్డీఏ, ఎస్సి, ఎస్టీ, బిసి, మైనార్టీ సంక్షేమ శాఖల అధికారులు, ఎంపిడివోలు, బ్యాంకర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకానికి ఎస్సిలు 6711 మంది, ఎస్టీలు 2333 మంది, బిసిలు 11225 మంది, ఈబిసిలు 401 మంది, మైనార్టీలు 749 మంది, క్రిస్టియన్లు 9 మంది దరఖాస్తులు చేసినట్లు తెలిపారు. మండల స్థాయిలో విచారణ చేయుటకు ఎంపిడిఓ, మండల ప్రత్యేక అధికారి, బ్యాంక్ మేనేజర్లు, ఎస్సి, ఎస్టీ, బిసి, మైనార్టీ, ఈబిసి అధికారులు, డిఆర్డీఏ సిబ్బందితో కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం యూనిట్లు ఏర్పాటు చేయు లబ్ధిదారులకు బ్యాంకర్లు రుణాలు అందించాలని సూచించారు. లబ్ధిదారుల విచారణ ప్రక్రియ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా జరగాలని, ఎలాంటి పొరపాట్లు కు తావులేకుండా జరగాలని సూచించారు. మండల స్థాయి విచారణ తదుపరి జిల్లా కమిటీ పరిశీలన చేస్తుందని, తుది జాభితా ఆయా కార్పోరేషన్స్ కు పంపనున్నట్లు తెలిపారు. యూనిట్లు ఏర్పాటును బట్టి ఎంపిక చేసిన లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఆఫ్ లైన్, ఆన్లైన్ ద్వారా వచ్చిన అన్ని దరఖాస్తులు జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్డీఓ నరేష్, ఎల్డిఎం తిరుపతి, బిసి, ఎస్సి, ఎస్టీ శాఖల సంక్షేమ అధికారులు శైలజ, వెంకటేశ్వర్లు, పోశం, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, అన్ని మండలాల ఎంపిడిఓలు, బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో

# సిద్దిపేట విద్యార్థుల ప్రతిభ







**Sప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** ఇంటర్ ఫలితాల్లో సిద్దిపేట జిల్లాలో 51.35 శాతం ఉత్తీర్ణులైనారు. ద్వితీయ సంవత్సరంలో 59.29 శాతం ఉత్తీర్ణులైనారు. ప్రథమ సంవత్సరంలో 7170 విద్యార్థులకు 3682 మంది ఉత్తీర్ణులైనారు. 3012 బాలురులో 1133 మంది ఉత్తీర్ణులైనారు. బాలికల్లో 4158 మందికి 2549 మంది ఉత్తీర్ణులైనారు. ద్వితీయ సంవత్సరంలో 6983 విద్యార్థులకు 4140 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనారు. 2963 బాలురకు 1394 ఉత్తీర్ణులు కాగ, 4020 బాలికల్లో 2746 మందిఉత్తీర్ణులైనారు. వొకేషనల్ విభాగంలో 60.43 శాతం ఉత్తీర్ణత సాధించగా 2621 మంది విద్యార్థులకు 1360 ఉత్తీర్ణులైనానారు. ఇంటర్ ఫలితాల్లో ప్రతిభను చాటిన ప్రతిభ విద్యార్థులు. అలాగే రెసిడెన్సియల్ స్కూల్ , మోడల్ స్కూల్, కస్తూర్భా , బిసి, మైనార్టీ గురుకుల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు.

**గురుకృప విజయకేతనం**

ఇంటర్ ఫలితాల్లో గురుకృప జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి ఉత్తమ ఫలితాలు సాధించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపిసిలో లక్ష్మి ప్రసన్న 470 మార్కులక 468 మార్కులు సాధించింది. అమూల్య 466, అక్షయ 465 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపిసిలో అశ్రిత 992 మార్కులు, మహాశ్రీ 991 మార్కులు సాధించారు. బిపిసి ప్రథమ సంవత్సరంలో చరణ్‌కృష్ణ తేజ 440 మార్కులకు 433 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో ఫాతిమా 981 మార్కులు సాధించారు. హసిని మొదటి సంవత్సరంలో 471 మార్కులు. నందిని 978 మార్కులు సాధించింది. సిఈసి విభాగంలో మొదటి సంవత్సరంలో 469 మార్కులు, ద్వితీయ సంవత్సరంలో ఆశ్రీత 958 మార్కులు సాధించారు. ప్రతి విభాగంలో అత్యుత్తమమార్కులు సాధించిన విద్యార్థిని,విద్యార్థులకు కళాశాల మేనేజ్‌మెంట్, అధ్యాపకులు అభినందించారు.

## నాటుసారా స్థావరాలపై ఎక్సైజ్ దాడులు

### 8 లీటర్ల నాటుసారా-30కిలోల బెల్లం స్వాధీనం



**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** నాటుసారా నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం మహబూబాబాద్ ఎక్సైజ్ పరిధిలోని బయ్యారం మండలం మూలపోచారం, కొత్తపేట, గంధంపల్లి గ్రామాల్లో మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన డిటిఎఫ్ మహబూబాబాద్ టీంలు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 8లీటర్ల నాటుసారా, 30కిలోల బెల్లం స్వాధీనం చేసుకున్నారు. అలాగే 500లీటర్ల బెల్లం పానకం ధ్వసం చేసి సారాయి రవాణాకు ఉపయోగిస్తున్న రెండు ద్విచక్రవాహనాలను సీజ్ చేశారు. నాటుసారా విక్రయిస్తున్న మూల పోచారం గ్రామానికి చెందిన కొట్టెం వెంకన్న, ఇల్లందు నెహ్రూ నగర్‌కు చెందిన బానోత్ సురేష్‌లను తహసీల్దారు మందు బైండోవర్ చేసినట్లు ఎక్సైజ్ సిఐలు జి.చిరంజీవి, సిహెచ్ నీరజ తెలిపారు. ఈ దాడుల్లో సిఐలతోపాటు ఎస్ఐలు ఆర్ కిరీటి, జి.మౌనిక, హెడ్ కానిస్టేబుళ్ళు మధు, శ్రీనివాస్, కానిస్టేబుల్స్ యాదగిరి, రాజు, శ్రీనివాస్, ఇబ్రహిం పాల్గొన్నారు.

# మహిళల సంపూర్ణ ఆరోగ్యమే ప్రభుత్వం లక్ష్యం

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** మహిళల సంపూర్ణ ఆరోగ్య భద్రతే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణరావు అన్నారు. భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఐడిఒసిలో గర్భిణులు, బాలిం తలు, చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నివారించే దుకు రాష్ట్ర ప్రభుత్వం మహిళా, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పోషణ పక్షం కార్యక్రమం జిల్లా డిడబ్ల్యూఓ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా గండ్ర సత్యనారాయణ రావు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిం



చారు. ఎమ్మెల్యే జీఎస్సార్ మాట్లాడుతూ, మహిళల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గర్భిణులు, బాలింతలు, చిన్నారుల్లో పోష కాహార లోపాన్ని నివారించేందుకు మహిళా, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్ర మాన్ని చేపట్టిందని అన్నారు. పోషకాహార లోపం ఉన్న చిన్నారులను త్వరితగతిన గుర్తించి వారికి అద నపు ఆహారం అందియ్యాలని ఆయన తెలిపారు. ప్రభుత్వం వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నా రని అన్నారు. ఇంటి దగ్గర అదనంగా ఏయే ఆహారం ఎంత మోతాదుతో ఇవ్వాలో తల్లిదండ్రులకు అవగా హన కల్పించాలని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు, చిన్న పిల్లలకు అన్న ప్రస నము, అక్షరాభ్యాసం చేయడం జరిగింది. ఈ కార్య క్రమంలో అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి, డిడబ్ల్యూఓ, సూపర్ వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

# ధరణి కంటే మెరుగైన చట్టం భూభారతి చట్టం



**ధర్మసాగర్/ధర్మసాగర్:**ధరణి కంటె మెరుగైన చట్టం భూ భారతి చట్టం అని స్టేషన్ ఘనపూర్ ఎంఎల్ఏ కడియం శ్రీహరి అన్నారు.హనుమకోం డ జిల్లా ధర్మసాగర్ మండలకేంద్రంలో మంగళ వారం భూ భారతిపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈకార్యక్రమానికి స్టేషన్ ఘనపూర్ ఎంఎల్ఏ కడియం శ్రీహరి విచ్చేసి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు భూహక్కులు అం దించాలనే లక్ష్య తో ధరణి కంటె మెరుగైన చట్టం భూభారతి చట్టం తిసుక రావాటం జరిగిందని అన్నారు.గత ప్రభుత్వంలో జరిగిన తప్పులను మళ్లి జరుగకుండా అధికారులు సుకోవాలని రైతులు భూ సమస్యలను పరిష్కారించుకోవాలని కోరారు .ఈకార్యక్రమములో జిల్లా అధికారులు వెంకట్ రెడ్డి,తాసిల్దార్ సదానందం,యంపిడివో అనిల్, ప్ర భుత్వఅధికారులురైతులుతదితరులు పాల్గొన్నారు.

# మానవ మనుగడకు భూమియే జీవనాధారం

## పర్యావరణ వేత్త రాజశేఖర్



**ప్రజాపక్షం/ నర్సంపేట :** మానవ మనుగడకు భూమియే జీవనాధారమని పర్యావరణ వేత్త, ఉ త్తమ సామాజిక సేవ అవార్డు గ్రహీత ఎర్రబోయిన రాజశేఖర్ అన్నారు. నర్సంపేట మండలంలోని రాజుపేట గ్రామంలోని జిల్లా పరిషత్ సెంకడరీ పాఠశాలలో మంగళవారం ప్రపంచ ధరిత్రి దినో త్సవం వేడుకలు ప్రధానోపాధ్యాయులు మంగ్యా నాయక్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్త జీవ కోటి భారాన్ని మోసేది భూమినేని, భూమిని రక్షిం చడానికి మనం తీసుకోవాల్సిన చర్యల్లో భాగంగా పెరుగుతున్న భూతాపం, మానవ మనుగడ, పెరు గుతున్న వాతావరణ కాలుష్యాన్ని నివారించాల న్నారు. భూమిపై ఎండ తీవ్రత పడకుండా ఉండ టానికి మొక్కలు నాటడం, కాలుష్యాన్ని నియం త్రించడం, ప్లాస్టిక్ ను అరికట్టి, మానవ మనుగ డకు ఎలాంటి ముప్పు ఉండకుండా ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలన్నారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు సమ్మెట సురేష్, భిక్షపతి, నళిని, వీరన్న, సురేందర్, స్వయం కృషి స్వ చ్ఛంద, సంస్థ ప్రతినిధి బెజ్జంకి ప్రభాకర్ లు పాల్గొన్నారు

# భూభారతి చట్టం చరిత్రలో నిలిచిపోతుంది

## ఎమ్మెల్యే జీఎస్ఆర్, కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రజాపక్షం/చిట్యాల:** ఆర్ఓఆర్ 2025 చట్ట ప్రకారం భూభారతి చట్టం చరిత్రలో నిలిచిపోతుందని రైతుల మొహంలో సంతోషం చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. భూభారతి చట్టం గుర్చి రైతులకు అవ గాహన సదస్సు మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో చిట్యాల తహసిల్దార్ నల్లబెల్లి హేమ అధ్య ర్యంలో ఏర్పాటుచేయగా ముఖ్య అతిథులుగా భూపాల పల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఆర్డిఓ రవి ముఖ్యఅతిథులుగా హాజరై వారు మాట్లాడుతూ, భూభారతి చట్టం ద్వారా భూములకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అర్హులైన రైతులు పట్టాలు పొందవచ్చని ఎవరైతే నిజమైన రైతులై కాస్తు లో ఉంటారో వారికి అధికారులు సర్వే నిర్వహించి తప్పనిస రిగా ప్రభుత్వం నుండి పట్టాలు మంజూరు చేస్తారని, రైతులు ఎలాంటి అపోహాలు చెందకుండా అధైర్య పడో ద్దని ఈ నెలలో రైతుల అవగాహన సదస్సులు నిర్వహిం



చడం జరుగుతుందని జూన్ 12న భూభారతి చట్టం నుం డి పనులు మొదలవుతాయని వారు తెలిపారు. ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ గత ప్రభుత్వం ధరణి పోర్టల్ ద్వా రా ఎన్నో మోసాలు చేస్తూ రైతులను నానా ఇబ్బందుల గురిచేసిందని అసలైన రైతులకే పట్టాలు మంజూరు చే యకుండా కాలయాపన చేసిందని నైన్పాక, పరికోల్ ప ల్లి, వెంచరామి గ్రామాలలో కొంతమంది రైతులకు పట్టా లిచ్చుకోవడం ప్రభుత్వ పథకాలకు దూరం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలె క్టర్ అశోక్ కుమార్, జిల్లా పౌరసరఫరల అధికారి, తహ సిల్దార్ నల్లబెల్లి హేమ, ఏఎంసీ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి, ఆర్ఐ రాజేందర్, రెవెన్యూ సిబ్బంది, సంబంధిత అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పేదవాడికి విద్య అందిండమే ప్రభుత్వ అక్ష్యం

## మానుకోట ఎమ్మెల్యే మురళినాయక్

**ప్రజాపక్షం/గూడూరు:**విద్యార్థులకు విద్యాతో పాటు మంచి పోషకాలతో కూడిన మధ్యాహ్న భోజనం కూడా అందించడమే రాష్ట్ర ప్రభుత్వ అక్ష్యమని మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ అన్నారు.మంగళ వారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం పెనుగోడు జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 54 లక్షల పీఎం శ్రీ నిధులతో ఆదనపు తరగతి సైన్స్ ల్యాబ్ గదులు నిర్మా ణంలను డీసీసీ అధ్యక్షుడు జన్నారెడ్డి భరత్‌చందర్ రెడ్డి మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ కలిసి శంకుస్థాపన చేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు విద్యాతో పాటు పోషకాలతో కూడిన మధ్యాహ్న భోజ నం అందించాలని విద్యార్థులకు పోషకాల భోజనం అందించేందుకు సీఎం రేవంత్ రెడ్డి మెనూ చార్జీలు సై తం పెంచడం జరిగిందని గుర్తు చేశారు.పోనుగోడు జ డ్పిహెచ్ఎస్‌లో చదివిన వాళ్లు అందరూ మంచి స్థానాల్లో



ఉన్నారని వారి సహకారంతో మరింత అభివృద్ధి చేసుకో వాలని అన్నారు.ప్రతి పేదవాడికి విద్యను అందించడమే రాష్ట్ర ప్రభుత్వ అక్ష్యం అని ప్రభుత్వ పాఠశాలలో అదేవి ధంగా పనిచేస్తున్నామని అన్నారు.పాఠశాలలో ఎక్కడన్న ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంఈవో రవికుమార్ హెచ్ ఎం సురేష్ జిల్లా మండల నాయకులు చిట్టి వెంకన్న కోమ్మాలునాయక్ బీరం శ్రీపాల్‌రెడ్డి బొల్లికోండ మధు చంటిస్వామి వల్లేపు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతితోనే భూమి సమస్యలకు పరిష్కారం

## నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**ప్రజాపక్షం/ఖానాపూర్:**కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువ చ్చిన భూ భారతితోనే భూ సమస్యలకు సంపూర్ణ పరిష్కా రం జరుగుతుందని నర్సంపేట ఎంఎల్ఏ దొంతి మాధవ రెడ్డి అన్నారు. మండలంలోని జరిగిన భూ భారతి.... 20 25పై అవగాహన సదస్సుకు ఎంఎల్ఏ దొంతి మాధవ రెడ్డి జిల్లా కలెక్టర్ సత్య శారదతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ధరణి పేరుతో గత పాలకులు గ్రా మాల్లో విచ్చలవిడిగా భూదందాలు చేశారన్నారు. వంద ల ఎకరాలు నిషేధిత జాబితాలో పెట్టి పేద ప్రజలను ఇ బ్బందులకు గురి చేశారని, చిన్న చిన్న పేరు మార్పులకు కూడా తహసీల్దారు, ఆర్‌డిఓలకు అధికారం లేకుండా చే సి జిల్లా కలెక్టర్ వద్ద అధికారాలను కేంద్రీకృతం చేసి స మస్యలను మరింత క్లిష్టతరం చేశారని తెలిపారు. భూ భా రతి చట్టం అధికారాలను తహసీల్దారు, ఆర్‌డిఓలకు అధి



కారాలను అప్పగించారని, పెండింగ్‌లో ఉన్న సాధాబైనా మాలను క్లియర్ చేయాలని భూ భారతి చట్టంలో పేర్కొ న్నారన్నారు.అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, ఆర్‌డిఓ ఉ మారాణి, నర్సంపేట మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్, మార్కెట్ వైస్ చైర్మన్ ఖానాపూర్ అధ్యక్షుడు శాఖమూరి హరిబా బు, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్ర జగన్మోహన్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు ఎలగందుల రాజు, ఓబిసి సెల్ అధ్యక్షుడు వల్లే శ్రీనివాస్ యాదవ్, మండల సీనియర్ నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# హసన్‌పర్తి ప్రధాన రహదారి నిర్మాణ పనులకు రెండు కోట్ల మంజూరు

(మొదటి పేజీ తరువాయి)

గాయాల పాలవగా ఈ మేరకు ప్రమాద నివారణకు ప్రభుత్వం నుండి మంజూరైన రెండు కోట్లతో పనులు ప్రారంభిస్తామని తెలి పారు. మూడు కిలోమీటర్ల మేర హైమాక్స్ లైట్లు, రోడ్డు మధ్యలో తాత్కాలిక డివైడర్లు చెట్లు చెదారం లేకుండా శుభ్రం చేద్దామని తెలి పారు. ఈ రహదారిని పూర్తిస్థాయిలో నాలుగు లైన్ల రోడ్డు రోడ్డుగా మార్చేందుకు రాష్ట్ర మంత్రి కామన్ రెడ్డి వెంకట్ రెడ్డి తీసుకెళ్లామని ఈ మేరకు 50 కోట్ల రూపాయల మంజూరు చేయాలని కోరాము. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మండల నాయ కులు గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు.

# జనగామ వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి మా ప్రధాన లక్ష్యం

## వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** జనగామ వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి మా ప్రధాన లక్ష్యమని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని వ్యవ సాయ మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ పాలకవర్గ సమావేశం చైర్మన్ శివరాజ్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనులు ఎజెండాగా పె ట్టి వ్యవసాయ మార్కెట్ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలని, అదే విధంగా రైతులకు ఎప్పుడు అందుబాటులో ఉండాలని పాలక మం డలి సభ్యులను కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి, డీఎంవో నరేందర్, ఏఎంసీ వైస్ చైర్మన కొల్లూరి నరసిం హులు, ఏఎంసీ డైరెక్టర్లు నామాల శ్రీనివాస్, బాషుమియా, బన్ని నా యక్,రమేష్,నర్సింగరావు,మోహన్,శ్రీలత,తదితరులుపాల్గొన్నారు.

# ఆర్టీసి సిబ్బందిపై దాడిచేసిన నలుగురు అరెస్ట్

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మూడు రోజుల క్రితం బచ్చన్నపేట బస్టాండ్‌లో ఆర్టీసి సిబ్బందిపై దాడిచేసిన నలుగురిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ ఎస్కే హమీద్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లా డుతూ పండ్ల బాలకృష్ణ, గొల్లూరి ప్రదీప్, కర్రె మహేష్, సందుపట్ల మల్లేష్‌లు ఆర్టీసి సిబ్బందిపై దాడిచేసిన కేసులో అరెస్టు చేసినట్లు తెలి పారు. అనంతరం కోర్టుకు తరలించినట్లు పేర్కొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన

**ప్రజాపక్షం / వేలేరు :** తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లను,ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం స్టేషన్‌ఘన్‌పూర్ ఎంఎల్ఏ కడియం శ్రీహరి వేలేరు మండలంలోని శాలపల్లి గ్రామంలో ప్రారంభించారు.ఈసందర్భంగా కడియం మాట్లాడుతూ గతంలో నేను ఎంఎల్ఏ గా ఉన్నప్పుడు వచ్చిన ఇంది రమ్మ ఇప్పటికి వరకు గ్రామంలో ఎవ్వరికీ ఇండ్లు మంజూరు కాలే దని ఇప్పుడు రాష్ట్రప్రభుత్వం ఈగ్రామాన్ని పైలెట్ గ్రామంగా ఎంపిక చేసుకొని గ్రామానికి 80 మంజూరు కాగా గ్రామంలోని అన్నికులాల వారికి ఇండ్లను మంజూరు చేయడంతో గ్రామంలో సంతోషంగా ఉందని అన్నారు.అనంతరం ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యంకొనుగోలు కేంద్రాన్ని ప్రారంబించారు కార్యక్రమంలో ఆర్ డిఒ రమేశ్‌రాథోడ్,పిడి ఎం శ్రీను,ఎంఆర్ఒ కోమి,ఎంపిడిఒ లక్ష్మీ ప్ర సన్న,ఎఒ కవితారాణి,ఎపిఎం జయసుధ,గ్రామస్తులు కూరపాటి రమేష్,ఎర్రగొల్ల రమేష్,మహిళలు రైతులు పాల్గొన్నారు.

# ఉచిత కుట్టు శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/గోవిందరావుపేట/మంగపేట:**ములుగు జిల్లా గోవింద రావుపేట మండలం పస్రా గ్రామంలో మహిళలు ఉచిత కుట్టు శిక్ష ణను సద్వినియోగం చేసుకోవాలని గ్రామస్వరాజ్ సంస్థ అధ్యక్షులు డాక్టర్ పప్పుల సుధాకర్ అన్నారు. మంగళవారం పస్రా లో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించి సుధాకర్ మాట్లా డుతూ గ్రామ స్వరాజ్యం సంస్థ ఆధ్వర్యంలో ములుగు జిల్లాలోని అన్ని మండలాల్లో ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేసి మహిళలకు జీవ నోపాధి కొరకు టైలరింగ్ శిక్షణ ఇచ్చి, అనంతరము సర్టిఫికెట్ ఉపాధి అవకాశం కల్పిస్తున్నాము. ఆసక్తి గల మహిళలు రిజిస్ట్రేషన్ కోసం గ్రామ స్వరాజ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ చిన్నపెల్లి స్వప్న ని సంప్రదించాలని ఆయన సూచించారు.

# విద్యార్థులు కష్టంతో కాదు.. ఇష్టంతో చదవాలి

పాఠశాల వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్తన్న



ప్రజాపక్షం/గణపురం: విద్యార్థిని విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం మండలంలోని చెల్పూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల, గణపురం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, కళాశాలలో జరిగిన పాఠశాలల వార్షికోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఎమ్మెల్యే సత్తన్న కు ఘన స్వాగతం పలికారు. విద్యార్థుల నృత్యాలు, కోలాటాలు చాలా ఆకర్షించాయి. ముందుగా ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతీ ఏడాది పాఠశాలల్లో నిర్వహించే వార్షికోత్సవాలు ఐడి పట్ల విద్యార్థుల్లో నమ్మకం, విశ్వాసాన్ని నింపుతాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రులతో ద్పాటు ఉంటే అద్భుతాలను సృష్టిస్తారన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు ప్రతీ రోజు కొంత సమయం కేటాయించి, వారితో విద్యాపరమైన సామాజిక అంశాలపై చర్చించడం ద్వారా వారిలో భయం పోతోందన్నారు. చదవుతో పాటు ఆటపాటలు కూడా చాలా అవసరం అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు అన్నారు. ప్రతి విద్యార్థి తమ లక్ష్యాలను ఎంచుకొని ఉన్నతమైన స్థానంలో ఉండాలని కోరారు. విద్యార్థుల కళా ప్రదర్శన అద్భుతంగా ఉందని అన్నారు.చెల్పూర్ పాఠశాలలో వాష్ రూమ్స్ మరియు పాఠశాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తాను అన్నారు. పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు టెంకాయ కొట్టి ఇట్టి నిర్మాణ పనులను ప్రారంభించాలని చెప్పారు. గణపురం మోడల్ పాఠశాలలో డైనింగ్ హాల్, సైన్స్ ల్యాబ్ ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమానం అందించారు.

# కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను నేరవేర్చాలి

ప్రజాపక్షం/ నర్సంపేట : కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలుచేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ అన్నారు. నర్సంపేట మండలంలోని ముగ్ధుంపురం, రాజపల్లి గ్రామాలలో సమావేశాలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27 న ఎల్కతుర్తి లో నిర్వహించే బహిరంగ సభకు అందరు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ మోతే జై పాల్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహరాములు, క్లస్టర్ ఇన్చార్జిలు మంచిక నర్సయ్య, మోటూరి రవి, కడారి కుమారస్వామి, గ్రామ కమిటీ అధ్యక్షులు పొన్నం రమేష్, చాపర్తి బిక్షపతి, ప్రధాన కార్యదర్శి కొనుకటి రవి, గొపు వీరారెడ్డి, పెండ్యాల ప్రభాకర్, రాజేశ్వరరావు, నూనె కుమార్, స్వామి, మల్లేష్, గ్రామ కమిటీ సభ్యులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభం

ప్రజాపక్షం/ నర్సంపేట : నర్సంపేట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో మంగళవారం తెలంగాణ కార్మిక శాఖ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటుచేశారు. ఈ చలివేంద్రాన్ని లేబర్ ఆఫీసర్ వినోద్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు అత్యవసర సమయంలో స్వచ్ఛమైన నీటిని అందించేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తెలంగాణ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలి హనుమకొండ జిల్లా వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని కార్మికులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# 27న గులాబీమయం కానున్నా రజతోత్సవ సభా ప్రాంగణం

మాజీ ఉప ముఖ్యమంత్రి మహమ్మద్ అలీ, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్




ప్రజాపక్షం/ఎల్కతుర్తి : 27న రజతోత్సవ సభా ప్రాంగణం గులాబీ మయం కానున్నదని మాజీ ఉప ముఖ్యమంత్రి మహమ్మద్ అలీ, తలసాని శ్రీనివాస్ యాదవ్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్, ఎమ్మెల్యే ముఠా గోపాల్, ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, తక్కలపల్లి రవీందర్రావు, మాజీ శాసనసభ్యులు వొడితెల సతీష్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గ్యాదారి బాలమల్లు,వరంగల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చింతం సదానందం,పరిశీలించారు. అనంతరం ఎల్కతుర్తి మండల కేంద్రంలోని చింతలపల్లి వద్ద ఈనెల 27న జరగబోయే భారీ బహిరంగ సభ పనులను పరిశీలించిన అనంతరం విలేకర్ల సమావేశంలో మహమ్మద్ అలీ మాట్లాడుతూ మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఉన్న పథకాలకు పంగనామం పెట్టి, కొత్త హామీలకు ఎగనామం పెట్టి ప్రజా పాలన పేరుతో మభ్యపెడుతూ రాష్ట్రాన్ని ఆగం చేస్తుందన్నారు. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ సభ కోసం అన్ని రకాల వసతులు ఏర్పాటు చేస్తున్నాం, అని సూచించారు.గ్రేటర్ హైదరాబాద్ నుండి 50 వేల మంది ప్రజలతో సభ ప్రాంగణానికి ఈనెల 27 న సాయంత్రం మూడు గంటలకు చేరుకుంటామన్నారు. కేసీఆర్ ఒక్కరుగా ఉద్యమ నాయకుడిగా ముందుండి సబ్బండ వర్గాల ప్రజలతో మమేకమై ఉద్యమాన్ని భుజాన ఎత్తుకొని తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలు సైతం లెక్క చేయకుండా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారన్నారు. అనంతరం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పైన వ్యతిరేకంగా ఉన్న ప్రజలు సభకు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేసేందుకు సిద్ధంగా ఉన్నారు అని అన్నారు. బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్, సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి, మండల సీనియర్ నాయకులు తంగేడ మహేందర్, యేల్తూరి స్వామి, తంగేడ నగేష్, పోరెడ్డి రవీందర్ రెడ్డి, కడారి రాజు, గోల్లే మహేందర్, గుండేటి సతీష్ నేత, కొమ్మిడి మహిపాల్ రెడ్డి, గోడిశాల వినయ్ గౌడ్, జూపాక జడ్సన్, చిట్టి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ జిల్లాలో హజ్ యాత్రికులకు వ్యాక్సినేషన్

డిఎంహెచ్ఒ డాక్టర్ సాంబశివరావు



ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి: వరంగల్ ఐఎంఎ హాల్‌లో మంగళవారం హజ్ యాత్రికులకు వ్యాక్సినేషన్‌ను ప్రారంభించినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు తెలిపారు. ఈసందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు మాట్లాడుతూ హజ్ యాత్రికుల అసోసియేషన్ ప్రెసిడెంట్ సర్వర్ ఘాజి సహకారంతో హజ్ యాత్రికులకు సంబంధించిన వ్యాక్సినేషన్ వేయడం జరుగుతుందన్నారు. ఈ వ్యాక్సినేషన్ వేయడం వలన ఎవరికి ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావన్నారు. పవిత్రమైన యాత్రలో పాల్గొని ఆరోగ్యవంతంగా తిరిగి రావలసిందిగా కోరారు. జిల్లా ఇమినైజేషన్ అధికారి డాక్టర్ ప్రకాష్ పర్యవేక్షణలో జిల్లాలో వైద్యులు డాక్టర్ ఆచార్య, డాక్టర్ జునైద్ ఖాన్, డాక్టర్ కిరణ్ , డాక్టర్ భరత్ కుమార్ , డాక్టర్ రహేలా తస్నీర్ , డిప్యూటీ డెమో అనిల్ కుమార్, విద్యాసాగర్, రవీందర్, నితిన్ రెడ్డి, సంజీవ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. మొత్తం 55 మందికి పూర్తి వ్యాక్సినేషన్ వేయడం జరిగిందన్నారు.వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది , హజ్ యాత్ర కమిటీ సిబ్బంది నుజారుద్దీన్, గులాం హుస్సేన్ ,అఫ్జల్ మోహినుద్దీన్, అఫ్జల్ మోహినుద్దీన్, అమిరుద్దీన్ ,సఫియోద్దీన్, కాజా షర్ఫుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో ఆర్‌డి విద్యార్థుల విజయభేరి



ప్రజాపక్షం/హనుమకొండ : మంగళవారం ప్రకటించిన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలలో హనుమకొండలోని ఆర్.డి. కళాశాల విజయఢంకా మ్రోగించింది. ఎంపిసి విభాగంలో ద్వితీయ సంవత్సర ఫలితాలలో 992 మార్కులు, బైపిసి విభాగంలో 991 మార్కులు సాధించటమేకాక 980 మార్కులకు పైగా 08 మంది విద్యార్థులు విజయం సాధించారు అని ఆర్.డి. యాజమాన్యం తెలిపింది. తెలంగాణా రాష్ట్రంలోని కళాశాలలో ఉత్తీర్ణత శాతంలో కూడా ఆర్.డి. విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. గత రెండు దశాబ్దాలుగా ఆర్.డి. కళాశాల ఇంటర్ ఫలితాలలో రాష్ట్రస్థాయి మార్కులు సాధిస్తూ తన స్థానం ఎప్పుడు ఉన్నతంగా నిలుపుకుంటున్నదని వారు తెలిపారు. ఎంపిసి విభాగంలో ప్రథమ సంవత్సర ఫలితాలలో 467, 466, 466, 466 వంటి అత్యుత్తమ మార్కులు సాధించారు. బైపిసి విభాగంలో ప్రథమ సంవత్సర ఫలితాలలో 429,425 మార్కులు సాధించారు. విజయాలను సాధించిన వి ద్యార్థులను, అంకితభావంతో పనిచేసిన అధ్యాపకులను, సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులను కళాశాలల యాజమాన్యండాక్టర్ కోడూరి రామమూర్తి, బండి మల్లేశంలు అభినందనలు తెలియజేశారు.

# 24న మాదన్నపేటలో అమరవీరుల సంస్మరణ సభ



ప్రజాపక్షం / నర్సంపేట: పీడిత, తాడిత ప్రజల కోసం, మనిషిని మనిషి దోపిడీ చేసే వ్యవస్థ మార్పు కోసం, దొరల దోపిడీ దారులకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో అమరులైన వీరులను స్మరిస్తూ ఈ నెల 24న నర్సపేట మండలంలోని మాదన్నపేట గ్రామంలో సాయంత్రం 6 గంటలకు జరిగే అమరవీరుల సంస్మరణ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎంసిపిఐ(యు) నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్త కొండ రాజమౌళి పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని మాదన్నపేట లో సభకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు వరంగల్ జిల్లాలో ఉప్పెనల ఉద్యతమైన ప్రజా పోరాటాలను చూసిన నాటి పాలకవర్గ పార్టీ అయినా కాంగ్రెస్ అండదండలతో భూస్వాములు, ప్రజా కంటకులు, పీడిత ప్రజా ఉద్యమాలపై కక్ష కట్టి సాగించిన మారణ హోమంలో ఆణిముత్యం లాంటి విప్లవ ముద్దుబిడ్డలు నేలకొరిగారని గుర్తు చేశారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు కేశెట్టి సదానందం, కర్నే సాంబయ్య, అనుమాల రమేష్, గుర్రం రవి తదితరులు పాల్గొన్నారు

# రష్య విప్లవరథ సారధి లెనిన్ జయంతి వేడుకలు

ప్రజాపక్షం/ నర్సంపేట : మార్క్సిస్టు మహోపా ధ్యాయుడు, తొలి సోషలిస్టు రాజ్య నిర్మా త, రష్యా విప్లవ రథసారథి అమరుడు లెనిన్ 155వ జయంతి వేడుకలను నర్సంపేట డివిజన్ లోని సితారాం పురంలో డివిజన్ నాయకులు కత్తుల కొంరయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నర్సంపేట డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో లెనిన్ చిత్రపటానికి డివిజన్ కమిటీ కార్యదర్శి అద్దూరి రాజు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్త్రీలు, పురుషులు మనుషులందరూ సమానమని, సమ సమాజం సోషలిజంను మానవ సమాజ చరిత్ర లోనే మొట్ట మొదటగా రష్యాలో కార్మిక వర్గం నాయకత్వంలో సాధించుకున్నారన్నారు. రష్యా విప్లవ రాజ్యాధికారం ప్రభావంతో సోషలిజం స్థాపన కోసం అనేక దేశాల్లోని కార్మిక వర్గ విప్లవోద్యమాలు మొదలైనాయని, దానిలో భాగం గానే మార్క్సిజం లెనినిజంలను తమ దేశ నిర్దిష్ట పరిస్థితులకు అన్వయించుకొని, చైనాలో కూడా సోష లిస్టు విప్లవం మావో నాయకత్వంలో విజయవంతమైనదని వివరిం చారు. రష్యా, చైనాలో విజయవంతమైన విప్లవాల అనుభవాలను మన భారత నిర్దిష్ట పరిస్థితులకు సరిగా అన్వయించుకొని భారత విప్లవాన్ని పూర్తి చేయటమే మార్గంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కృషి చేస్తున్నదన్నారు. ఈకార్యక్రమంలో సభ్యులు జవహర్‌లాల్, కుసుమ మల్లేష్, దార లింగన్న, గట్టి కొప్పుల రవి, సింగర బోయిన కట్టన్న, గనిపాక సుధాకర్, బానోత్ బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

# దాహార్తిని తీర్చడానికి చలివేద్రాలు అవసరం

ప్రజాపక్షం /నర్సంపేట : వేసవి కాలంలో ఎండల తీవ్రత నేపథ్యంలో ప్రజలు, బాటసారుల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రావణకుమారి అన్నారు. నర్సంపేట మండలంలోని చంద్రయ్యపల్లి గ్రామంలో మంగళవారం దుర్గా ఫర్టిలైజర్స్ యజమాని వరంగంటి ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేయగా పంచాయితీ కార్యదర్శి శ్రావణకుమారి దాత ప్రవీణ్ రెడ్డితో కలిసి ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ అవసరానికి అనుగుణంగా నీటిని వృధా చేయకుండా వాడుకోవాలని సూచించారు. ప్రజల దాహర్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటుకు దుర్గా ఫర్టిలైజర్స్ యజమాని సహకరించడం అభినందనీయమన్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ప్రజలు,బాటసారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళా సంఘాల సభ్యులు, మాజీ వార్డు సభ్యులు ఉప్పుల రాజు, గ్రామస్తులు భాషబోయిన రాజు, బయ్య నవీన్, రాజు, సయ్యద్ అజార్, ఉప్పుల రవి, శ్రీనివాస్, తిరుపతి రెడ్డి, గ్రామ పంచాయితీ సిబ్బంది సుధాకర్ పాల్గొన్నారు.

# బాలల అక్రమ రవాణా నిర్మూలనలో ఆటో డ్రైవర్ల పాత్ర కీలకం

### బాలల సంక్షేమ సమితి చైర్మన్ అన్నపనేని అనిల్ చందర్రావు, యాంటీ హ్యూమన్ ట్రాఫిక్ యూనిట్ ఇన్స్పెక్టర్ పి వెంకన్న




**ప్రజాపక్షం/హాసన్ పర్తి :** వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 66వ డివిజన్ హసన్ పర్తి  గ్రామం జడ్పిఎస్ఎస్ పాఠశాల ప్రాంగణంలోని సమావేశ హాలులో మంగళవారం ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో డైరెక్టర్ సిస్టర్ సహాయ అధ్యక్షతన బాలల అక్రమ రవాణా నిర్మూలనలో పాత్ర అనే అంశంపైన జిల్లా స్థాయి అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి అనిల్ చందర్రావు మాట్లాడుతూ సమాజంలో అన్ని వర్గాలను సురక్షిత ప్రాంతాలకు తరలించే ఆటో డ్రైవర్లు పబ్లిక్ ప్రాంతంలో ఒక నిఘా వ్యవస్థలాగా పనిచేయాలని ఎవరైనా పిల్లల్ని గాని, మహిళలనీ అక్రమంగా రవాణా చేస్తున్నట్లయితే ఈ సమాచారాన్ని తప్పనిసరిగా 100, చైల్డ్ లైన్ 1098కుసమాచారం ఇవ్వాలని తెలిపారు. గతంలో ఆటో డ్రైవర్లు ఇచ్చిన సమాచారం ఆధారంగా అనాధ పిల్లలను మరి ముఖ్యంగా లైంగిక దాడులకు గురైన బాలలను సంరక్షించడం జరిగిందని తప్పిపోయిన పిల్లల్ని కూడా ఆటో డ్రైవర్ల సహకారం సమాచారంతో తిరిగి వారి వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన వరంగల్ పోలీస్ కమిషనరేట్ మానవ అక్రమ రవాణా వ్యతిరేక విభాగం ఇన్స్పెక్టర్ పి. వెంకన్న మాట్లాడుతూ వరంగల్ కమిషనరేట్ ను చైల్డ్ ఫ్రెండ్లీ, మహిళల పైన హింస లేని విధంగా తయారు చేయడంలో పోలీసులు ముఖ్య భూమిక పోషిస్తున్నారని ప్రభుత్వం ఎన్జీవో సంస్థలతో కలిసి అనేక ప్రజా చైతన్య కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఎవరైనా ఆటోడ్రైవర్లు అసాంఘిక కార్యక్రమాలపట్ల,బా లల పైన వేధింపుల సమాచారాన్ని మాకు ఇచ్చినట్లయితే వారి సమాచారాన్ని గోప్యంగా ఉంచి బాధితులను రక్షించుటకు పూర్తి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. హనుమకొండ జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారి ఎస్ ప్రవీణ్ కుమార్, ఎఫ్ ఎం ఎం సాంఘిక సేవా సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ బత్తుల. కరుణ ,ఎర్ర. శ్రీకాంత్ ,చైల్డ్ లైన్ 1098 కోఆర్డినేటర్ సింగారపు. భాస్కర్ సంస్థ ఫీల్డ్ కోఆర్డినేటర్ ఈసంపల్లి. సుదర్శన్, ఫైనాన్స్ మేనేజర్ ఎం అజయ్ కుమార్ ఆటో యూనియన్ అసోసియేన్ నాయకులు ప్రభాకర్, మధు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుమా దేవి పోలీస్ సిబ్బంది రామారావు తదితరులతోపాటు సుమారు80 మంది ఆటో డ్రైవర్లు యూనియన్ నాయకులు హాజరైనారు.

## లెనిన్ స్ఫూర్తితో ప్రజాపోరాటాలు నిర్వహించాలి



**ప్రజాపక్షం/ తొర్రూరు :** శ్రామిక వర్గ ప్రయోజనాల కోసం పోరాడిన గొప్ప నాయకుడు మార్క్సిస్ట్ లెనిన్ అని ఆయన స్ఫూర్తితో ప్రజా పోరాటాలు నిర్మించాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ కార్యదర్శి ఆలకుంట్ల సాయిలు అన్నారు. న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలోని అన్నారం రోడ్డులో మంగళవారం కామ్రేడ్ లెనిన్ జయంతి, పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. మండలంలోని మాటేడు గ్రామంలో న్యూడెమోక్రసీ ఆవిర్భావ వేడుకల్లో భాగంగా పార్టీ నాయకులు లింగాల లింగాచారి, జాటోతు బిక్షపతిలు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ లెనిన్ ప్రపంచంలోనే మొదటిసారిగా కార్మిక రాజ్యాన్ని ఏర్పర్చి సోషలిస్టు నిర్మాణ వ్యవస్థకు పునాదులు వేశారని కొనియాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నాయని, పెట్టుబడిదారులకు అనుకూలంగా పాలన సాగిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకుల వెంకటయ్య, రాములు, సోమయ్య, శ్రీనివాస్, గణపతి, మంగిలాల్, వెంకటేశ్వర్లు, పెంటయ్య, సోమలింగం, భద్రు, వీరన్న, శ్రీకాంత్, నర్సింహా, సాయిలు, అశోక్, శ్రీను, రాంమూర్తి, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు. సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో లెనిన్ జ యంతి సందర్భంగా డివిజన్ కేంద్రంలో లెనిన్ చిత్రపటానికి ప్రతినిధులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. మహబూబాబాద్ జిల్లా సహా య కార్యదర్శి కొత్తపల్లి రవి మాట్లాడుతూ శ్రామికవర్గంపై సాగుతున్న శ్రమ దోపిడికి వ్యతిరేకంగా విప్లవించే శక్తులకు లెనిన్ ఒక మార్గదర్శి అని చెప్పారు. సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న మాట్లాడుతూ లెనిన్ పోరాట స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల ఐక్యంగా తిప్పికొట్టాలన్నారు. శ్రీరాం పుల్లయ్య, యాకయ్య, వెంకన్న, శ్రీను, రాముడు, రవి, ప్రభాకర్, శ్రీను, మురళి, బాలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ధరిత్రి దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** నేషనల్ జియోగ్రాఫిక్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ( ఎన్‌జిఆర్ఐ) సూచన మేరకు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెగడపల్లిలో ధరిత్రి దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సిఎస్ఐఆర్ హైదరాబాదులో ప్రొఫెసర్ గా పని చేస్తున్న డాక్టర్ అభయ్ బన్సాల్ ఆర్థిక సహకారంతో పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు చిత్రలేఖన పోటీ, వ్యాసరచన పోటీ, స్లోగన్ పోటీలను నిర్వహించారు. అంతకుముందు ఉపాధ్యాయులు, విద్యార్థులు అంతా కలిసి గ్రామ ప్రజలకు పర్యావరణంపై అవగాహన కల్పించడం కొరకు స్లోగన్స్ తో పెద్ద ర్యాలీ నిర్వహించడం జరిగింది. పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయురాలు బి శోభారాణి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కరరెడ్డి, ఆగమ్మ,శారద, చక్రు,వర్మ, కోటి, నర్మద పాల్గొన్నారు.

**హాసన్ పర్తి :** గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ 66వ డివిజన్ మంగళవారం రోజున ప్రపంచ ధరిత్రి దినోత్సవం పురస్కరించుకొని స్థానిక పిఎంసి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల హసన్ పర్తి నందు పలు కార్యక్రమాలు నిర్వహించారు.విద్యార్థినీ విద్యార్థులందరూ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులతో కలిసి మానవహారం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమాదేవి  మాట్లాడుతూ ప్రకృతిని పరిరక్షించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని తెలిపారు. విద్యార్థులందరూ ఇంటిలో పాఠశాలలో నీరు విద్యుత్తు వృధా చేయరాదని వివరించారు .భావితరాల కోసం భూమి,గాలి, నీరు కలుషితం కాకుండా అందరూ కృషి చేయాలని తెలిపారు ఇందులో భాగంగా పాఠశాల తోటలో పూల మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిఐ వెంకన్న మాట్లాడుతూ మొక్కలను పెంచి భూతాపాన్ని తగ్గించాలని వివరించారు. . ఈ కార్యక్రమంలో పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ శ్రీమతి రజిత ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు భారతి, ఆశాజ్యోతి,శ్రీదేవి,రాజమౌళి,కవిత గౌస్ పాషా, నారాయణరెడ్డి, సంపూర్ణ, శ్రీలత,కళావతి రాములు, మాధవి లత,నితిన్ డ్రాయింగ్ మాస్టర్ శ్రీధర్ కార్యక్రమ సమన్వయకులు శశికలాధర్ పిడి పార్థసారథి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి ప్రేరణ,ఆర్థిక సహకారం అందించిన మినిస్టర్ ఆఫ్ ఎర్త్ సైన్సెస్ విజ్ఞాన భారతి తెలంగాణ నిర్వాహకులకు పాఠశాల బృందం కృతజ్ఞతలు తెలియజేశారు.

## 3 ఏళ్లు దాటిన అధికారుల ట్రాన్స్‌ఫర్లు

### గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్

**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:**మూడు సంవత్సరాలకు మించి సర్వీసు ఉన్న అధికారులను వెంటనే జిల్లా నుండి బదిలీ చేయాలని ములుగు జిల్లా బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేం దర్ డిమాండ్ చేశారు. మంగళవారం బిజెపి ములుగు జిల్లా కేంద్రంలో పార్టీ కార్యాలయం నుండి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్ మాట్లాడుతూ మూడు సంవత్సరాలకు పైబడి ఉన్న జిల్లా అదికారులందరూ కూడా ట్రాన్స్‌ఫర్లు కాకుండా ఇక్కడ ఎందుకు ఉంటున్నారని ప్రశ్నించారు. ముఖ్యంగా ములుగు డిఎస్పి, ములుగు హాస్పటల్ సూపరింటిండెంట్, జిల్లా విద్యాధికారులు గత మూడు, నాలుగు సంవత్సరాల నుండి ములుగు జ జిల్లాకే పరిమితమై ఉన్నారు. మంత్రి సీతక్క వద్ద పేరు తెచ్చుకుంటే సరిపోదు ప్రజలకు సేవ చేయాలని అన్నారు. ఒకే జిల్లాలో ఎక్కువ సంవత్సరాలు ఉన్న కూడా అధికారులు అవినీతికి పాల్పడే అవకాశం ఉంటుందని కావున మూడు సంవత్సరాలకు పైబడి ఉన్న అధికారులందరిని ములుగు జిల్లా నుండి వేరే చోటుకు ట్రాన్స్‌ఫర్ చేసి కొత్త అధికారులను నియమించాలని కోరారు.

## సమస్యలపై కలెక్టర్ కార్యాలయంలో డిహెచ్ పిఎస్ వినతి

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** దళిత హక్కుల పోరాట సమితి  రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. దళిత హక్కుల పోరాట సమితి  హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి రొంటాల దేవా మాట్లాడుతూ రాజీవ్ యువ వికాస్ లబ్ధిదారుల ఎంపికలో రాజకీయ జోక్యాన్ని నివారించాలని, గత ప్రభుత్వంలో ఎస్సీ కార్పొరేషన్ నిధుల గురించి అప్లై చేసుకున్న వారి డేటా ఉండడం వలన కొత్తగా ఎంట్రీ కావడం లేదని, కావున వెంటనే దానిని సరిచేసి రాజీవ్ యువ వికాస్ తేదీలను పొడిగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాజీపేట మండలం డీహెచ్ పీఎస్ కాజీపేట కోశాధికారి ఇల్లందుల పద్మ, బుడిగె కమలాకర్, హసన్ పర్తి మండలం ఉపాధ్యక్షులు. బొట్టు బిక్షపతిపాల్గొన్నారు.

## రైతులకు న్యాయం చేయాలి



**ప్రజాపక్షం/ఖానాపూర్:**అకాల వర్షాలు, వడగండ్ల వానలతో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోని వారికి నష్టపరిహారం అందించాలని, లేదంటే పెద్దయెత్తున ఉద్యమాలు చేస్తామని ఖానాపురం మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్ రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ అన్నారు. రైతులకు పంట నష్ట పరిహారం అందించాలని కలెక్టర్‌కు వివరించేందుకు వెళుతుండగా పోలీసులు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖానాపూర్ మండలంలో 25 వేల ఎకరాలలో పంట నష్టం జరిగిన స్పందించలేదని, స్థానిక ఎంఎల్ఏ రైతులను ఓదార్చిన పాపాన పోలేదన్నారు. అకాల వర్షాలతో తీవ్రంగా నష్టపోయిన రైతులు పెట్టుబడి మొత్తం పెట్టి చివరి దశలో పంట చేతికి వచ్చే సమయంలో జరిగిన నష్టానికి రైతుల కొరకు అనేక మార్లు ప్రభుత్వానికి విన్నవించినప్పటికి ధర్నాలు, రాస్తారోకోలు చేసిన కూడా రైతుల నష్టాన్ని గుర్తించని ప్రభుత్వం ఇదే విషయమై బిఆర్ఎస్ పార్టీ మండల నాయకత్వం, రైతులు అనేక పోరాటాలు చేసిన ఎలాంటి ఫలితం లేదని, జిల్లా కలెక్టర్, ప్రభుత్వ అధికారులకు వివరించాలని ప్రయత్నం చేసిన బిఆర్ఎస్ పార్టీ మండల నాయకత్వాన్ని పోలీస్ పహారాలో నిర్బందించి రైతులకు అన్యాయం చేస్తున్న ప్రభుత్వానికి భవిష్యత్తులో ప్రజలు మంచి గుణపాఠం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో గుగులోబాలు వల్లెపు సోమయ్య, ఆబోతు అశోక్, మర్రి రామస్వామి, తేజావత్ బాలు నాయక్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## సొంతగూటికి కాంగ్రెస్ నాయకులు

**ప్రజాపక్షం/గూడూరు:**ఇటీవల కాంగ్రెస్ పార్టీని విడిచి బిఆర్ ఎస్ పార్టీలోకి వెళ్లిన కార్యకర్తలు మళ్లీ తిరిగి మాధవ పెద్ది ప్రతిప్‌రెడ్డి ఆధ్వర్యంలో సొంతగూటీకి చేరారు. చేరిన వారిలో దారం భరత్ భూర్ర పాపయ్య ఊకె సమయ్య అల్లెం ప్రశాంత్ కోట్టెం ప్రశాంత్ దారం శ్రవణ్ అల్లెం సందీప్ చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు గడీల రమేష్ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుల సనుప సుదర్శన్ బంగారి సుధాకర్ జక్కు స్వామి దారం జానీ తదితరులు పాల్గోన్నారు.

## వడదెబ్బకు గురికాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా వైద్యాధికారి భూక్య రవిరాథోడ్

**ప్రజాపక్షం, తొర్రూరు :** ఎండాకాలం దృష్ట్యా వడదెబ్బకు గురికాకుండా ఉండేందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి భూక్య రవి రాథోడ్ అన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా వైద్యాధికారి తనిఖీ చేసి రికార్డులు, రిజిస్టర్లను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌ఓ రవిరాథోడ్ మాట్లాడుతూ తీవ్రంగా ఎండలు ఉన్న సమయంలో బాలింతలు, చిన్నారులు, వృద్ధులు, వ్యాధిగ్రస్తులు బయటకు వెళ్లవద్దని సూచించారు.జాతీయ ఆరోగ్య మిషన్ లక్ష్యాలను అధిగమించేలా అందరు కష్టపడి పని చేయాలన్నారు. ట్రూ నాట్ మిషన్లను పరిశీలించి సామాగ్రిని వెంటనే కొనుగోలు చేయాలని వైద్యాధికారి జ్వలితను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జ్వలిత, వైద్యులు మీరాజ్ ప్రియాంక, నందన, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కుసుమ విద్యాసాగర్, డీపీఎంఓ వనాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కంప్యూటర్ డోనేట్ చేసిన మిడ్ వేస్ట్ లిబిటెడ్ యాజమాన్యం

**ప్రజాపక్షం/గూడూరు:**మహభూబాబాద్ జిల్లా గూడూరు మండలం నాయక పల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాల ఎంపి యుపిఎస్‌కు మెడివెస్ట్ లిమిటెడ్ అర్పణపల్లి క్వారీ ఆధ్వర్యంలో విద్యార్థులకు 20 డ్యూయల్ డేస్కులు ఒక కంపూటర్ అందించడం జరిగింది ఈసందర్భంగా పాఠశాల  ఫ్రధానోపాదధ్యాయుడు ఉపాధ్యాయులు విద్యార్థులు మేడ్ వేస్ట్ లిమిటెడ్ యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అర్పణ పల్లి మైన్స్ మేనేజర్ మూల వినేందర్ రెడ్డి అకౌంట్స్ మేనేజర్  మల్లయ్య హెచ్ ఆర్ గడ్డల రామకృష్ణ  పాఠశాల హెడ్మాస్టర్ యాకయ్య ఉపాద్యాయులు కుసుమకుమారి సాయి కుమార్ రవీందర్ రాజు సుస్మీత లు  తదితరులు పాల్గోన్నారు.

# కాంక్రీట్ మిక్సర్ మిషన్ బోల్తా



**ప్రజాపక్షం/కాళేశ్వరం:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో కొనసాగుతున్న సరస్వతి పుష్కర పనుల్లో భాగంగా మంగళవారం విఐపి ఘాట్ వద్ద నూతన పుష్కర ఘాట్ నిర్మాణ పనులకు ఉపయోగిస్తున్న కాంక్రీట్ మిక్సర్ మిషన్ అదుపుతప్పిబోల్తాపడింది.ఘటనలోఎవరికి ఎలాంటి ప్రమాదం చోటు చేసుకోనట్లుగా తెలిసి ంది.

# దేవాలయంలో పూజలు నిర్వహించిన హనుమాన్ స్వాములు



**ప్రజాపక్షం/గణపురం:**గణపురం మండల కేంద్రం లోని శ్రీ ప్రసిద్ధిగాంచిన శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి దేవాలయంలో మంగళవారం ఆలయ అర్చకులు ముసునూరి నరేష్ మండల కేంద్రానికి చెందిన హనుమాన్ మాల స్వాములు ఆలయంలో హనుమంతునికి ప్రత్యేకంగా పంచామృత అభిషేకము చందనం పూజ రకరకాల పూలు పండ్లతో స్వామివారికి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాల ధారణ స్వాములు కోయిల కార్తీక్, జాటోత్ మహేష్, చెలమల్ల ప్రవీణ్ కుమార్, బూర తిరుపతి, సిరంగి వెంకటేష్, వడ్ల శివ, వడ్ల శ్రీకాంత్, మద్దెల అజిత్,ఆలయ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కడియం



**ప్రజాపక్షం/ధర్మసాగర్:** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలకేంద్రములో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రన్ని స్టేసన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మంగళవారం ప్రారంభించారు.ఈసందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ,రాష్ట్రంలో రైతులను ఆదుకోవాటం కోసం ధాన్యం కోనుగోలు కేంద్రలను ప్రారంభించటం జరుతుందని రైతులు దళరులకు తక్కువ ధరకు అమ్మకాలు చేయవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లో అమ్మకోవాలని కోరారు.సన్నలకు ప్రభుత్వం 500బోనస్ ఇవ్వటం జరుగుతుందని ప్రతి రైతు సర్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈకార్యక్రమములో పిడి శ్రీనువాస్తహసీల్దార్ సదానందం,యంపిడిఒఅనిల్ ,అనిత వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఎన్నిక





**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:**భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా వెలుగు శ్రావణ్, మంద శంకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే వర్కింగ్ ప్రెసిడెంట్గా ఎస్కె జానీ ఎన్నికయ్యారు. ఇటీవల మహబూబాబాద్లో జరిగిన జిల్లా నాలుగవ మహాసభల్లో వీరు, వీరితోపాటుగా 42మందితో జిల్లా సమితిని ఎన్నుకున్నారు. 27వ వార్డుకు చెందిన వెలుగు శ్రావణ్ గత 15సంవత్సారలుగా సిపిఐ ఉద్యమంలో చురుకుగా పనిచేస్తూ ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొనగాగుతున్నాడు. ఈ సందర్భంగా ఆయనను జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే జిల్లా ప్రధాన కార్యదర్శిగా మహబూబాబాద్ 25వ వార్డులోని ధర్మన్నకాలనీకి చెందిన మంద శంకర్ గత 20 సంవత్సరాలుగా సిపిఐ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేస్తున్నాడు. ధర్మన్నకాలనీ శాఖ కార్యదర్శిగా వివిధ రంగాల్లో పనిచేస్తూ ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. అలాగే ఉపాధ్యక్షులుగా మల్లికంటి వెంకన్న, దలువాయి శ్రీనివాస్, బల్లెం శ్రీకాంత్, ఎండి మహమూద్, సహాయ కార్యదర్శులుగా కూరాకుల పాల్, జలగం శ్రీనివాస్, కోశాధికారిగా జనగం ప్రవీణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన వెలుగు శ్రావణ్, మంద శంకర్, ఎస్కె జానీ తమ ఎన్నికకు కృషి చేసిన సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయసారథికి, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బి.అజయ్సారథిరెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

# యువత జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

## యువ వికాసం ఆన్లైన్ అప్లై 2035, జాబ్ మేళాకు1200

### స్థానిక ఎంపిడిఒ జయ శ్రీ



**ప్రజాపక్షం/చిట్యాల:**మండలం లోని అన్ని గ్రామాలలో నిరుద్యోగ యువత ఈనెల 27 న భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగే ఈ మెగా జాబ్ మేళను యువకులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఒ జయశ్రీ అన్నారు. మండల కేంద్రం లోని ఎంపిడిఒ కార్యాలయంలో మంగళవారం ఎంపిడిఒ జయ శ్రీ ప్రజాపక్షంతో మాట్లాడుతూ, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆధ్వర్యంలో ఈనెల 27న భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగే చాలా రకాల కంపెనీల సంస్థల తో ఈ కార్యక్రమం జరుగుతుందని మండలంలో ని అన్ని గ్రామాలలో జాబ్ మేళాల కోసం 12 వందల మంది రిజిస్టేషన్ చేసుకున్నారని,ఇంకా చేసుకునేవారు ఉన్నట్లయితే ఈనెల 26 వరకు కూడా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని, గ్రామీణ ప్రాంతాలలో నిరుద్యోగ యువతీ యువకులు తప్పని సరిగా హాజరై ఉద్యోగ అవకాశాలను సద్వినియోగపరచుకోవాలని కోరారు. అలాగే యువ వికాసం పథకం ద్వారా లబ్ధి కోసం ఆన్లైన్లోఅప్లయి చేసుకున్న వారు 2035 మంది ఆన్లైన్చేసుకున్న దరఖాస్తు పత్రాలు మాత్రం 14 వందలు మాత్రమే వచ్చాయని యువ వికాసం పొందేందుకు లబ్ధిదారులు ఆన్లైన్ అప్లికేషన్ చేసుకున్న దరఖాస్తులను త్వరగా ఎంపిడిఒ కార్యాలయంలో అప్పచెప్పాలని తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పాలిట వరం

### స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**ప్రజాపక్షం/చిట్యాల:**కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పాలిట వరమని బడుగు బలహీన వర్గాలకు చేయూతనిచ్చే పార్టీ కాంగ్రెస్ అని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండల కేంద్రం లోని వ్యవసాయ మార్కెట్ ఆవరణంలో మంగళవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ధాన్య కొనుగోలు కేంద్రాలు చిట్యాల వ్యవసాయ మార్కెట్లో, నవాబ్పేటలో ఏర్పాటు చేయగా ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హాజరై కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ, రైతులను కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఎలాంటి ఇబ్బందులకు గురి చేయకుండా ధాన్యాన్ని తీసుకోవాలని ధాన్యం 17 మ్యాచరతో 40 కిలోల 600 కాంటాకు వేసుకొని రైతులకు మాత్రం 40 కిలోలు తూకంతో ట్రాక్ సీట్లో రాయాలని తెలిపారు. తేమ, మట్టి పేరుతో రైతులను మోసం చేసి రైతులను ఇబ్బందులకు గురి చేస్తే ఎవరిని క్షమించేది లేదని ఎమ్మెల్యే తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఏఎంసీ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, తహసిల్దార్ నల్లబెల్లి హేమ, ఎంపీడీవో జయ శ్రీ, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి, కార్యదర్శి గడ్డం కొమురయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ మూల శంకర్ గౌడ్, టౌన్ అధ్యక్షుడు బుర్ర లక్ష్మణ్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, చిలకల రాయకొమురు, కాంగ్రెస్ జిల్లా సేవదల్ అధ్యక్షుడు , ఏపిఎం, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గుణాత్మకమైన విద్యను అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలు

**ప్రజాపక్షం/కొండపాక:**కనీస వసతులతో పాటు గుణాత్మకమైన విద్యను అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని కుకునూరుపల్లి ఎంఈఓ బచ్చలి సత్తయ్య అన్నారు. మండలంలోని తిప్పారం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవి ఆధ్వర్యంలో రూపొందించిన ముందస్తు బడి బాట కరపత్రం పోస్టర్ను మంగళవారం పాఠశాల ఆవరణలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉన్నారని ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు నడుస్తున్నాయన్నారు.వినూత్న కార్యక్రమాలతో పాటు ఏఐ ఆధారిత బోధన డిజిటల్ బోధన వెనుక బడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తున్నారని ప్రైవేటు మోజుతో వేలాది రూపాయలను వృధా చేసుకోకుండా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు అనిల్ కుమార్, రవీందర్ తిప్పారం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, మాధురి, విద్యర్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పేద కుటుంబాలకు అండగా ప్రజా ప్రభుత్వం

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



**ప్రజాపక్షం/గణపురం:**రాష్ట్రంలో నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని సన్నబియ్యం పంపిణీ నిరుపేదలకు వరంలా మారిందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం గణపురం మండలంలోని చెల్పూర్ గ్రామంలో దళిత కుటుంబానికి చెందిన దారకొండ నాగరాజు నివాసంలో గ్రామానికి చెందిన నాయకులతో కలిసి నేలపై కూర్చుని భోజనం చేశారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్తన్న మాట్లాడుతూ పేదలందరికీ పూర్తిస్థాయిలో ఆహార భద్రత కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం దేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించ బడిందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ గండ్ర సత్యనారాయణరెడ్డి, మాజీ ఎంపీపీ కావాటి రజిత రవీందర్,మాజీ సర్పంచ్ కొత్త పద్మ వెంకన్న,మాజీ ఎంపిటిసి సుధర్మ మలహర్రావు,మండల అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువత జాబ్ మేళాను సద్విని చేసుకోవాలి

### భూపాలపల్లి డిఎస్పి ఎ.సంపత్ రావు

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:**నిరుద్యోగ యువత జాబ్ మేళాను సద్విని చేసుకోవాలని భూపాలపల్లి డి.ఎస్.పి ఏ. సంపత్ రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో టాస్క్ సంస్థ నిర్వహిస్తున్న జాబ్ మేళా లో పలు ప్రముఖ కంపెనీలు పాల్గొంటున్నట్లు తెలిపారు.విద్యార్హతలు ప్రకారం ఉద్యో గ అవకాశాలు కల్పిస్తారని తెలిపారు.క్యూఆర్కోడ్లో రిజిస్ట్రేషన్ చే యించుకొని వారు 27వ తేదీన నిర్భహించే జాబ్ మేళా స్టాళ్లలో న మోదు చేసుకోవాలని తెలిపారు.భూపాలపల్లి సబ్ డివిజన్ పరిధిలో ని నిరుద్యోగ యువతి, యువకులు చెడు వ్యసనాలకు బానిస కాకుం డా జాబ్ మేళాలో ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకోవాలని పేర్కొన్నా రు.

# గ్రామాల అభివృద్ధి ప్రజాప్రభుత్వ లక్ష్యం:ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



**ప్రజాపక్షం/పాలకుర్తి:** గ్రామాలను అన్ని రంగాలలో అభివృద్ధి పరుచడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ఎల్లరాయిని తొర్రూరు జె గ్రామంలో రూ.19లక్షల నిధులతో చేయనున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సిరెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ ప్రతి మండలాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామన్నారు. అనంతరం ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సిరెడ్డి గ్రామంలో ఉన్న దుర్గమ్మ ఆలయానికి వెళ్లి మొక్కులను చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు , నాయకులు ,తదితరులున్నారు.

**ఎండాకాలంలో తాగునీటి కొరత ఉండొద్దు:ఎమ్మెల్యే**

నియోజకవర్గంలో ఎండాకాలంలో తాగునీటి కొరత లేకుండా చూడాలని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం పాలకుర్తి క్యాంపు కార్యాలయంలో సంబంధిత అధికారులతో కలిసి ఎమ్మెల్యే సమీక్షించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారుల సమిష్టి కృషితో తాగునీటి సమస్యను అధిగమిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# అక్రమ కేసులకు బెదిరేది లేదు: మాజీ ఎమ్మెల్యే గండ్ర

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** కాంగ్రెస్ ప్రభుత్వం తమ పై పెడుతున్న అక్రమ కేసులకు అదిరేది, బెదిరేది లేదని, భయమేరగని నిప్పు కనికలే మన బిఆర్ఎస్ కార్యకర్తలు అని, బిఆర్ఎస్ రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి కోరారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని 3, 8, 9,10,21,22,27 వార్డులో జరిగిన బిఅరెస్ రజతోత్సవ సన్నహాక సమావేశానికి పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్ అధ్యక్షత వహించగా రమణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ, టిఆర్ఎస్ పార్టీ స్థాపించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా టిఆర్ఎస్ అధినేత కల్వకుంట చంద్రశేఖర్ రావు వరంగల్ లో రజతోత్సవ సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆంధ్ర పాలకుల ఆధిపత్యం నుండి తెలంగాణ ప్రజల ఆకాంక్ష నీళ్లు నిధులు నియామకాలు తెలంగాణ



ప్రజల కోసం టిఆర్ఎస్ పార్టీని స్థాపించి తెలంగాణ సాధించి రెండు పర్యాయ పదాలు జనరంజకంగా పరిపాలన అందించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రజల అవసరాల దృష్ట్యా కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, కలెక్టర్ కార్యాలయం, ఎస్పీ కార్యాలయం, మున్సిపాలిటీ బిల్డింగ్ నిర్మాణలు చేశారని గుర్తు చేశారు.రేవంత్ రెడ్డి మాయమాటలు నమ్మి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారమిచ్చారని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజల సంక్షేమం పక్కన పెట్టి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన 16 నెలల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత ఏర్పడిందని అన్నారు. మహాలక్ష్మి పేరుతో ఆడబిడ్డను మోసం చేసిన వ్యక్తి రేవంత్ రెడ్డి అని విమర్శించారు. ఎన్నికల హామీలను అమలు చేయలేక పోతున్న ప్రభుత్వం వైఫల్యాలు కోకొల్లలుఉన్నాయన్నారు. జాతీయ స్థాయిలో ప్రభావితం చూపే విధంగా వరంగల్లో తలపెట్టిన రజతోత్సవ మహా సభను విజయవంతం చేయడానికి ప్రతి మాజీ వార్డు కౌన్సిలర్ లు జన సమీకరణను చేసి రజతోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ వెంకటరాణి సిద్దు, మాజీ వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ బుర్ర రమేష్, పిఎసిఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్ యాదవ్, మాజీ వార్డు కౌన్సిలర్లు, వార్డు అధ్యక్షులు టిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపోరాటాలను ఉధృతం చేయాలి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** భారత విప్లవోద్యమ వీరులు కలలుగన్న నవ భారత సమాజాన్ని నిర్మించేందుకు ప్రజాపోరాటాలను ఉధృతం చేయాలని సీపీఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజ, జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజుల సాంబయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో పార్టీ 56వ వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా మార్క్సిస్టు మహోపాధ్యాయుడు, సామ్యవాద రూపశిల్పి వ్లాదిమిర్ ఇలిచ్ లెనిన్ 155వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రజిత, కళింగరాజు, మల్లయ్య, సోమయ్య, శివప్రసాద్, సారయ్య, బాబు, శివ, రవిచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి: ఎపిఎం రవీందర్

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** రైతులు తాము పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటుచేస్తున్న ఐకేపీ ధాన్యం కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని ఎపిఎం రవీందర్ రైతులకు సూచించారు. మంగళవారం మండలంలోని రఘునాథ్‌పల్లి, సూరారం గ్రామాలలో ఐకేపీ ఆద్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకేపీ కొనుగోలు కేంద్రాలలో మాత్రమే ధాన్యాన్ని రైతులు విక్రయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొమ్మినేని శ్రీదేవి పెద్దిరెడ్డి, మాజీ ఎంపిటిసిఎడ్ల వెంకటస్వామి, ప్రభాకర్, సిసిలు నరసింగం, సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## 27న వరంగల్‌లో బహిరంగ సభ



**ప్రజాపక్షం/అల్లాదుర్గం:**బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో ఈనెల 27న వరంగల్ లో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అల్లాదుర్గం మండల బిఆర్ఎస్ ముఖ్య నాయకులతో మంగళవారం సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడుతూ, వరంగల్ సభకు భారీ ఎత్తున ప్రజలు, కార్యకర్తలు తరలిరావాలని ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కాంగ్రెస్ పార్టీ యొక్క విధానాలను ఎండగట్టేందుకు తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఎలాంటి ఎన్నికలు జరిగినా బిఆర్ఎస్ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ దుర్గారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పల్లె గడ్డ నరసింహులు, ప్రధాన కార్యదర్శి రామ గౌడ్, నాయకులు నవీన్ రెడ్డి సయ్యద్, బసవరాజ్, అశోక్ గౌడ్, రవి తదితరులు పాల్గొన్నారు.

## సీతారాముల కల్యాణానికి భద్రాచల తలంబ్రాలు అందజేత

రామభక్తిని చాటుకున్న రామకోటి రామరాజు

ప్రశంసించిన ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి

**ప్రజాపక్షం/గజ్వేల్:**గజ్వేల్ పట్టణంలోని పురాతన శ్రీ సీతారామ క్షేత్రంలో నిర్వహిస్తున్న శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవానికి రామకోటి భక్త సమాజం వ్యవస్థాపకులు రామరాజు భద్రాచల తలంబ్రాలను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవరెడ్డి, ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్త, సామాజిక సమరసతా వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నరేష్ బాబు మాట్లాడుతూ, రామరాజు ఆధ్యాత్మిక సేవ అమోఘమని పేర్కొన్నారు. శతాబ్దాల కాలం నాటి పురాతన శ్రీ సీతారామ క్షేత్రంలో ప్రతి ఏటా బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తుండడం ఆనవాయితీగా వస్తున్నట్లు తెలిపారు. అయితే గత సంవత్సరం నుండి రామరాజు స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి గోటి తలంబ్రాలు అందించడం ఆరంభం కాగా, భవిష్యత్తులో కూడా అందించి స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆకాంక్షించారు. రామకోటికి రామరాజు ఆధ్వర్యంలో భద్రాచల శ్రీ సీతారాముల కళ్యాణానికి 250 కిలోల గోటి తలంబ్రాలు అందించడం ఆనవాయితీగా వస్తుండగా, అక్కడి తలంబ్రాలు ఈ క్షేత్రం లోని కళ్యాణ మహోత్సవానికి వినియోగించేవారని చరిత్ర చెబుతున్నట్లు గుర్తు చేశారు. అదే ఆనవాయితీని రామరాజు కొనసాగించాలని వివరించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు కాల్వ శ్రీధర్ రావు, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ వూడేం కృష్ణారెడ్డి, కౌన్సిలర్ గోపాల్ రెడ్డి, ఆర్యవైశ్య సంఘం మండల శాఖ అధ్యక్షులు జగ్గయ్యగారి శేఖర్ గుప్త, ఉత్సవ కమిటీ సభ్యులు జితేందర్, ఎన్సీ శ్రీనివాస్ గుప్త, నర్సింగరావు, పంజాల రమేష్ గౌడ్, బొగ్గుల సురేష్, నేతి శ్రీనివాస్ గుప్త, మెతుకు నర్సింలు, గంగిశెట్టి రవి, నిమ్మ రమేష్, గడియారం చారి, హన్మంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన క్లాస్‌మేట్స్

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండల కేంద్రానికి చెందిన రొడ్డ అశోక్ గత కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు తుంటి విరగడంతో గార్డెన్ హాస్పిటల్‌లో తుంటి ఆపరేషన్ జరిగిన విషయం తెలుసుకున్న అశోక్ టెన్త్ క్లాస్‌మేట్ ఫ్రెండ్స్ రూ.23వేల ఆర్థిక సహాయంతోపాటు రెండు నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు, ఒక క్వింటాల్ బియ్యం, ఎయిర్ కూలర్, పరుపు, రెండు తల దిండ్లు వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాట సుధాకర్, విజయ్ గౌడ్, కరుణాకర్, రాజు, శ్రీనివాస్, కృష్ణ, వెంకన్న, సత్యనారాయణ, ఫరూక్, వినోద్‌శర్మ, బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ

**ప్రజాపక్షం/గజ్వేల్:**బిఆర్ఎస్ పార్టీ 25 ఏండ్ల రజతోత్సవ సభకు ఉమ్మడి మెదక్ జిల్లా నుండి భారీగా తరలి వెళ్దామని వంటిమామిడి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జహంగీర్, డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి జుబేర్ పేర్కొన్నారు. మంగళవారం ములుగులో బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ పోస్టర్ ఆవిష్కరించిన సందర్భంగా వారు మాట్లాడారు. గులాబీ అధినేత ఆదేశాల మేరకు గజ్వేల్ నియోజకవర్గం నుండి 30 వేల మందికి తగ్గకుండా తరలి వెళ్తుండగా, వరంగల్ సభ అత్యంత ప్రతిష్టాత్మకమనే విషయాన్ని పార్టీ శ్రేణులు మర్చిపోవద్దని సూచించారు. అయితే కెసిఆర్ సారథ్యంలో స్వరాష్ట్రాన్ని సాధించి సగౌరవంగా రాష్ట్ర ప్రజలు తలెత్తుకుని బ్రతుకుతుండగా, రాష్ట్రంలో బిఆర్ఎస్ జండా తిరిగి రేపరెపలా ఆడాలని ఆకాంక్షించారు. ఉమ్మడి మెదక్ జిల్లా నుండి లక్ష మందికి తగ్గకుండా తరలి రావాలని లక్ష్యంగా పెట్టుకోగా, రాష్ట్ర కల సాకారం చేసిన కెసిఆర్ చరితను ఎవరూ అంధకారం చేయలేరని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంతోపాటు పదేళ్లపాటు స్వర్ణ యుగాన్ని తలపించేలా పాలన చేసిన ఆయన పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి వందలాది పథకాలు అమలు చేసి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోగా, ప్రస్తుతం కాంగ్రెస్ పాపాలతో ప్రజలు తీవ్ర ఆగ్రహానికి లోనవుతున్నట్లు చెప్పారు. ఈ క్రమంలో కేసీఆర్ లాంటి నేతకు బాసటగా నిలుస్తూ పూర్వవైభవం సంతరించుకునేలా బాధ్యతను భుజాన వేసుకోవాలని అన్నారు. రాష్ట్రంలో గజ్వేల్ నియోజకవర్గానికి ఎంతో ప్రాధాన్యత ఉండగా, కెసిఆర్ గౌరవాన్ని ఇనుమడింపజేసే విధంగా కృషి చేయాలని పార్టీ శ్రేణులను వారు కోరారు. అన్ని రంగాల్లో గజ్వేల్ ప్రాంతాన్ని తీర్చిదిద్దిన కెసిఆర్ కు రుణపడి ఉండాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి అర్జున్ గౌడ్, నేతలు భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు



**ప్రజాపక్షం/తరిగొప్పుల:** మండల కేంద్రంలో ఎస్ఐ శ్రీదేవి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ పలు వాహనాలను తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీదేవి మాట్లాడుతూ వాహనాలు నడిపేటపుడు పలు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని, తాగి వాహనాలు నడిపితే తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనదారులు వారి వెంట వాహనాలకు సంబంధించిన పత్రాలు చూపించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ ప్రదీప్, కనకరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పంటను దళారులకు అమ్మి మోసపోవద్దు



**ప్రజాపక్షం/కొల్చారం;**రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర వారి ధాన్యం కొనుగోలు కేంద్రాలలోని లభిస్తుందని జెసి నాగేష్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మరిగింతం గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రంగా క్లీన్ చేయాలని అప్పుడే రైతు పండించిన ధాన్యం సరియైన తూకం వస్తుందని వెల్లడించారు. ప్రతి రైతు ప్యాడి క్లీనర్ ద్వారా ధాన్యాన్ని శుభ్రపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గఫర్ మియా ఆర్ఐ ప్రభాకర్, పిఎసిఎస్ చైర్మన్ చిన్నారపు ప్రభాకర్, సిఇఒ రాములు తదితర రైతులు పాల్గొన్నారు.

# ఇసుక రీచులలో అక్రమ వసూళ్ల దందా అరికట్టాలి

**ప్రజాపక్షం/కాళేశ్వరం:**జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహాదేవపూర్, కాళేశ్వరం పరిధిలో కొనసాగుతున్న ఇసుక రీచ్ లలో అక్రమ వసూళ్ల దందా అరికట్టాలని తెలంగాణ ప్ర జా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ మంగళవారం ఒక ప్ర కటనలో డిమాండ్ చేశారు. మహాదేవపూర్, కాళేశ్వరం పరిధి లో నిర్వహిస్తున్న ఇసుక క్వారీల వద్ద లారీల నుండి సీరియల్ పేరుతో రూ.1000, లోడింగ్ కు 500, జేసీబీకి 300 ఇలా ని ర్వాహకులు ఒక్కో లారీ నుండి రూ.1800 నుండి రూ. 2000 వరకు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని, ఈ ప్రాంతాల నుండి నిత్యం రవాణా చేస్తున్న 700 నుండి 900 లారీలకు ఇసుక మాఫియా అదనంగా అక్రమ వసూళ్లకు పాల్పడి తగ్గేదే లే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఎ లికేశ్వరం 2, అంబట్ పల్లి 1, 2, మహాదేవపూర్ (పూసుకుప ల్లి)1, పలుగుల 8, 9, విలాసాగర్3 తదితర ఇసుక రీచుల్లో గుత్తేదారులు అక్రమ వసూళ్ల పర్వం యదేచ్ఛగా కొనసాగిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. గత మార్చి నెలలో ముఖ్యమంత్రి ఆదేశాలతో వారం రోజుల పాటు పోలీస్, రెవెన్యూ, మైనింగ్ శాఖల ఆధ్వర్యంలో ఇసుక క్వారీల వద్ద హడావుడి తనిఖీలు చేపట్టిన అధికారులు కొద్ది రోజులుగా తనిఖీలు నిలిచిపోవడ ంతో ఇసుక క్వారీల్లో మళ్ళీ వసూళ్ల పర్వం షరా మామూలు గా మారిందని ఆయన అన్నారు. ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొట్టి కోట్లాది విలువ చేసే ఇసుక సంపద పక్కదారి పడుతుండటంతో ఇసుక అక్రమాలపై దృష్టి సారించిన సిఎం రేవంత్ రెడ్డి ఇసుక మాఫియా అక్రమాలపై కొరడా జులిపించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో పోలీస్, రెవెన్యూ, మైనింగ్ శాఖ అధికారులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ఇసుక రీచ్ లలో నిఘా పటిష్టం చేసి మూకుమ్మడిగా ముమ్మర తనిఖీలు చేపట్టారన్నారు. ఇసుక క్వారీల వద్ద నిఘా నేత్రాలను సైతం ఏర్పాటు చేసినప్పటికీ వసూళ్ల పర్వం మాత్రం ఆగడం లేదంటే ఇసుక మాఫియా ఎంత వరకు బరితెగించిందో అర్థం అవుతుందని అన్నారు. మామూళ్లకు అలవాటు పడిన సంబంధిత మైనింగ్ శాఖ అధికారులు ఇసుక క్వారీల వైపు కన్నెత్తి చూడకపోవడంతో ఇసుక మాఫియా తమ ఇష్టానుసారంగా లారీల నుండి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఇసుక క్వారీ నిర్వాహకులపై ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని పీక కిరణ్ డిమాండ్ చేశారు.

## ఇంటర్ ఫలితాల్లో మెదక్ జిల్లాలో 61.52 ఉత్తీర్ణత

**ప్రజాపక్షం/మెదక్‌ప్రతినిధి:**ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ ఫలితాల్లో మెదక్ జిల్లా 61.52 ఉత్తీర్ణత సాధించింది. జిల్లా వ్యాప్తంగా మొత్తం 5,572 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 3,428 మంది విద్యార్థులు ఉత్తీర్ణత అయ్యారు. ఇందులో బాలురు 2,899 మంది పరీక్షలకు హాజరు కాగా 2,266 పాస్ అయ్యారు. బాలికలు 3,185 మంది పరీక్షకు హాజరుకాగా 2,162 మంది ఉత్తీర్ణత సాదించారు. గతంలో మాదిరిగానే ఈసారి కూడా రాష్ట్ర వ్యాప్తంగా మెదక్ జిల్లా ఇంటర్ ఫలితాల్లో చాలా వెనకబడి ఉంది.

## నిజాంపేటలో కరెంటు అంతరాయం

**ప్రజాపక్షం/నిజాంపేట్;**నిజాంపేట మండల కేంద్రంలో నేడు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని విద్యుత్ ఎఇ గణేష్, ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిజాంపేట మండల కేంద్రంలో 765 డిజి రోడ్డు పనులలో భాగంగా 11 కెవి మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని దీనికి గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు.

## నార్లపూర్‌లో ఉచిత మెగా వైద్య శిబిరం

**ప్రజాపక్షం/నిజాంపేట్:**నిజాంపేట మండల పరిధిలోని నార్ల పూర్ గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని అసైన్డ్ రాష్ట్ర భూ సమితి ప్రెసిడెంట్ బైండ్ల నందు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ కార్యదర్శి స్రవంతి హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సుమారు 350 పైగా గ్రామ ప్రజలకు బిపి, షుగర్, థైరాయిడ్, ఈసీజీ, టెస్టులు నిర్వహించి అవసరమైన వారికి చెవి ముక్కు గొంతు థైరాయిడ్ గర్భసంచి శరీర సంబందిత వ్యాధులకు గాను ఉచితంగా ఆపరేషన్ చేయించడానికి మల్లారెడ్డి హాస్పిటల్ కు రిఫర్ చేయడం జరిగిందని, దీర్ఘకాలిక సమస్యలు ఉన్న వారిని మల్లారెడ్డి హాస్పిటల్ లో ఉచిత వైద్య సేవలు అందించేందుకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నామని తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకున్న గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ లక్ష్మారెడ్డి, మాజీ ఎంపిటిసి సుదర్శనం, కాసమైన శ్రీశైలం, మల్లారెడ్డి హాస్పిటల్ స్టాఫ్ నర్స్ లు సోని గ్రాయత్రి ఫార్మా కరిష్మా మార్కెటింగ్ మేనేజర్ ఎండి మహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ప్రజాపక్షం/నిజాంపేట్:**నిజాంపేట మండల పరిధిలోని నార్లపూర్ బుధవారం ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తాజా మాజీ సర్పంచ్ అమర సేనా రెడ్డి, ఐకెపి సిసి లక్ష్మి, చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామంలో రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసేలా ఐకెపి ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. రైతులు దళారుల నమ్మకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ లక్ష్మారెడ్డి, గ్రామ కార్యదర్శి స్రవంతి, అధ్యక్షురాలు రేవతి, వివోఏలు, లైన్ మెన్ వీరేశం, జగన్, నీలంబాబు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

### ఎమ్మెల్యే జిఎస్సార్

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని, విద్య రంగానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం భూపాలపల్లి నియోజకవర్గం గణపురం, చెల్పూర్ గ్రామంలో ప్రాథమికొన్నత పాఠశాల, మోడల్ స్కూల్ ప్రాథమికోన్నత పాఠశాలలో జరిగిన పాఠశాలల వార్షికోత్సవ వేడుకల్లో గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికారు. విద్యార్థుల నృత్యాలు, కోలాటాలు చాలా ఆకర్షించాయి. ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతీ ఏడాది పాఠశాలల్లో నిర్వహించే వార్షికోత్సవాలు బడి పట్ల విద్యార్థుల్లో నమ్మకం, విశ్వాసాన్ని నింపుతాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రులతోడ్పాటు ఉంటే అద్భుతాలను సృష్టిస్తారన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు ప్రతీ రోజు కొంత సమయం కేటాయించి, వారితో విద్యాపరమైన సామాజిక అంశాలపై చర్చించడం ద్వారా వారిలో భయం పోతోందన్నారు. చదవుతో పాటు ఆటపాటలు కూడా చాలా అవసరం అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు అన్నారు. ప్రతి విద్యార్థి తమ లక్ష్యాలను ఎంచుకొని ఉన్నతమైన స్థానంలో ఉండాలని కోరారు. విద్యార్థుల కళా ప్రదర్శన అద్భుతంగా ఉందని అన్నారు.చెల్పూర్ పాఠశాలలో వాష్ రూమ్స్, పాఠశాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తాను అన్నారు. అనంతరం పోటీ పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉపాధ్యాయులను శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, మండల ఎంపిడిఓ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో కెసిఆర్ కుటుంబానికి ఇక కష్ట కాలమే...!

### పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్



**ప్రజాపక్షం/గజ్వేల్:**రాష్ట్రంలో సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపుతుండగా, అధికారంపై ఆశలు పెంచుకున్న కెసిఆర్ కుటుంబానికి రాష్ట్రంలో ఇక కష్ట కాలమేనని గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గజ్వేల్ నుండి కెసిఆర్‌ను నమ్మి ఓట్లు వేసి మూడుసార్లు గెలిపిస్తే ప్రజా సమస్యలు పట్టించుకోకుండా అధికార దాహం కోసం తండ్రి కొడుకులు పాకులాడుతున్నట్లు ఎద్దేవా చేశారు. గజ్వేల్ నియోజకవర్గ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు కేసీఆర్ కోసం వేచి చూస్తున్నప్పటికీ ఫలితం లేకుండా పోగా, చివరకు 800 కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీకి నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.సిఎం హోదాలో కేసీఆర్ ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా, రింగు రోడ్డు నిర్మాణం మధ్యలోనే నిలిచిపోయిందని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ జరగలేదని, కోట మైసమ్మ రోడ్డు విస్తరణ చేపట్టలేదని, హామీ ఇచ్చిన 500 ఇండ్లు అమలుకు నోచుకోలేదని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మధ్యలోనే నిలిచిందని, సీసీ రోడ్లు అధ్వాన్నంగా మారాయని, రూ.వందల కోట్లు వెచ్చించి నిర్మించిన వివిధ భవనాలు బూత్ బంగ్లాలుగా మారి అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా నిలిచిపోయినట్లు స్పష్టం చేశారు. అయితే గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో సిసి రోడ్లు, మురికి కాల్వల నిర్మాణం, తాగునీటి పథకాలు తదితర వాటి కోసం నిధులు మంజూరు చేయిస్తున్నట్లు తెలిపారు. అయితే ప్రతిపక్ష హోదా, కేబినెట్ ర్యాంకు కలిగిన కేసీఆర్ ఫాంహౌజ్ విడకపోవడం దురదృష్టకరమని నిలదీశారు. ఇప్పటికైనా ప్రజా సమస్యలపై దృష్టి సారించి గజ్వేల్ అభివృద్ధికి ప్రభుత్వం నుండి నిధులు సాధించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో నాయకులు అక్కారం యాదగిరి, అజ్గర్, మన్నె అరుణ్ కుమార్, శ్రావణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కర్రెగుట్టలను చుట్టుముట్టిన భద్రతా బలగాలు

**ప్రజాపక్షం/వాజేడు/నూగురు వెంకటాపురం :**దండకారణ్యం కర్రిగుట్టల అటవీ ప్రాంతంలో తుపాకుల మోతలతో దద్దరిల్లింది. మావోయిస్టు కంచుకోటపై రెండు రాష్ట్రాల భద్రతా బలగాలు చుట్టుముట్టాయి. కర్రిగుట్టల ప్రాంతంలో భారీ స్థాయిలో మావోయిస్టులు ఉన్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు వేల సంఖ్యలో పోలీసులు కూంబింగ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. కొద్దిరోజుల క్రితం కర్రిగుట్టల పైకి ఆదివాసీలు ఎవరూ రావద్దని తమ రక్షణ కోసం ల్యాండ్ మైండ్లను ఏర్పాటు చేశామని, వేట పేరుతో ఎవరూ రావద్దని వచ్చి తమ ప్రాణాలు కోల్పోవద్దని మావోయిస్టులు విజ్ఞప్తి చేశారు. చత్తీస్‌ఘడ్ మావోయిస్టు ప్రాబల్య ప్రాంతాల్లో విస్తృతమైన కూంబింగ్ దృష్ట్యా మావోయిస్టులకు కంచుకోటగా భావించే కర్రెగుట ప్రాంతంలోకి మావోయిస్టులు చేరి ఉంటారని భావించిన పోలీసు యంత్రాంగం పకడ్బందీ వ్యూహంతో కర్రిగుట్టలను చుట్టుముట్టి సెర్చ్ ఆపరేషన్ మొదలుపెట్టింది. మండలంలోని మొరుమూరు గ్రామంలో భారీగా బలగాలు మోహరించాయి. అలాగే వెంకటాపురం మండలం శివారు తిప్పాపురం, పెంక వాగు, లక్ష్మీపురం గ్రామాలను కలుపుకొని పోలీస్ బలగాలు మోహరించి, కర్రిగుట్టలను జల్లెడపడుతున్నాయి. మంగళవారం పోలీసు బలగాల తుపాకీ మోతలతో కర్రెగుట్టల ప్రాంతం దద్దరిల్లింది. దీనికి తోడు గుట్టలపై హెలికాప్టర్లు తిరుగుతూ మావోల కదలికలపై నిఘా ఉంచుతున్నాయి. బహుశా ఇదే పెద్ద ఆపరేషన్ అని గ్రామాల ప్రజలు అనుకుంటున్నారు. ఎప్పుడు ఏం జరుగుతుందోనని శివారు గ్రామాల ఆదివాసి ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

## జిల్లా పోలీసు ఐటిల్యాబ్‌ల తనిఖీ

**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి :**జిల్లా పోలీసు కార్యాలయంలో గల ఐటి ల్యాబ్‌ను మంగళవారం నాడు జిల్లా ఎస్పీ పరితోష్ ఫంకజ్ తనికీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడుతూ ఐటి సెల్ సిబ్బంది విధులను గురించి అడిగి తెలుసుకున్నారు. టెక్నికల్ పరంగా ఐటి సెల్ అనేది జిల్లాకు వెన్నెముక వంటిందని ,సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉన్న రోజుల్లో జిల్లా పోలీసు శాఖ మరింత మెరుగా పనిచేయడానికి ఐటి సిబ్బంది సేవలు కీలకం అన్నారు. జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషన్‌లలో ఏలాంటి టెక్నికల్ సమస్య తలెత్తిన క్షణాలలో నివృత్తి చేసే విధంగా నైపుణ్యతను కలిగి ఉండాలని సిబ్బందికి సూచనలు చేశారు. మిస్సింగ్, కిడ్నాప్ కేసులలో లోకేషన్స్ ఆదారంగా కేసులను చేదించడంలో సైబర్ నేరాలలో భాదితులు కోల్పోయిన డబ్బులను హోల్డ్ చేయడం తిరిగి భాదితులకు అందించడం , మాదకద్రవ్యాల నిర్మూలనలో ఐటి సెల్ సిబ్బంది సేవలు మరువలేనివని అన్నారు. ఆయా విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి రివార్డులు అందించడం జరిగిందని ఎస్పీ తెలియజేశారు. ఈ విజిటింగ్ నందు ఐటి సెల్ ఇన్స్పెక్టర్ , ఐటి సిబ్బంది తదితరులున్నారు.

## భూమి పూజ చేసి 4 నెలలైనా పనులు ఎందుకు ప్రారంభించలేదు...?

**ప్రజాపక్షం/గజ్వేల్:**మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ లో నాలుగు నెలల క్రితం సిసిరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులు ఎందుకు ప్రారంభించలేదని పట్టణ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు శివులు ప్రశ్నించారు. మంగళవారం ఆయన గజ్వేల్ లో మీడియాతో మాట్లాడారు. మున్సిపల్ పాలకవర్గ గడువు ముగుస్తుండడంతో ఆర్భాటంగా వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసినప్పటికీ ఆ తరువాత పనులు శూన్యమని నిలదీశారు. అయితే గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి చొరవతో మున్సిపల్ పరిధిలోని 20 వార్డులలో వివిధ అభివృద్ధి పనులు చేపడుతుండగా, బిఆర్ఎస్ నేతలు జీర్ణించుకోలేక విమర్శలు చేస్తున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓవైపు స్థానిక ఎమ్మెల్యే కెసిఆర్ బయటకు రానప్పటికీ ఆ పార్టీ నేతలు పట్టించుకోకపోతుండగా, అభివృద్ధికి కృషి చేస్తున్న కాంగ్రెస్ నేతలను విమర్శించడం సిగ్గుచేటని అన్నారు. అప్పులు చేసి పేద వర్గాలు పెళ్లిళ్లు చేయగా, ప్రభుత్వం మంజూరీ చేసిన 800 కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీకి నోచుకోకపోతుండడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:**అల్లాదుర్గం జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాలలో ప్రతిభ కనబరిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ తుకారం, అధ్యాపకులు నరసింహారెడ్డిలు తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 81 విద్యార్థులు మొదటి సంవత్సరం 50 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు వారు తెలిపారు. వై కీర్తన 938 ఎంపీసీ లో మొదటి ర్యాంక్, అనూష 885 ద్వితీయ ర్యాంక్ బీపీసీలో అరుణ 924, పూజ 903, సిఈసి లో స్వాతిక మొదటి ర్యాంకు లో ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. ప్రథమ సంవత్సరం ఇంటర్ ఫలితాల్లో ఎంపీసీలో రంశ 412/470 మార్కులతో ప్రథమ, పూజిత410/470 ద్వితీయ, బైపిసిలో సౌమ్య 399/440, కాలేజీ మొదటి స్థానం, కంచరి సాహితి 388/440, పల్లవి 388/440 ద్వితీయ కాలేజీ టాపర్లుగా ఉత్తీర్ణ సాధించినట్లు, ఇంటర్ రెండవ సంవత్సరం 61 మంది పాస్ అయినట్లు, ప్రథమ సంవత్సర41మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలియజేశారు.

## ఎస్‌సి,ఎస్‌టి కమిషన్ చైర్మన్‌ను కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**ప్రజాపక్షం/నిజాంపేట్:**మెదక్, నిజామాబాద్, కామారెడ్డి,జిల్లాలో దళితులపై దాడులు అలాగే ఎస్‌సి,ఎస్‌టిఅట్రాసిటీ కేసుల విషయంపై మంగళవారం తెలంగాణఎస్‌సి,ఎస్‌టికమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, నివాసంలో జిల్లా ఎమ్మార్పీఎస్ టీఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మెదక్ నుండి సిద్దిపేట వరకు రోడ్డు వెడల్పు లో భాగంగా భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలను తొలగించడం జరిగిందన్నారు.తెలంగాణలో ఎస్‌సి,ఎస్‌టివిద్యార్థులు చాలా మంది గురుకుల పాఠశాలలో తేదీ తెలియక దరఖాస్తు చేసుకోలేదని 202526 సంవత్సరానికి తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లా కలెక్టర్ లకు జిల్లా విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ లకు లేఖ రాసి మరోసారి పరీక్ష నిర్వహించాలని కోరారు. ఎస్‌సి,ఎస్‌టిమైనారిటీ వర్గాల సమస్యలు విన్నవించడంతో సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.కార్యక్రమంలోమెదక్ జిల్లా ఎమ్మార్పీఎస్ టీఎస్ అధ్యక్షులు గరుగుల శ్రీనివాస్, నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు ,ఆందోల్ దళిత నాయకుడు , మెదక్ కాంగ్రెస్ యువ నాయకులు పవన్ తదితరులు పాల్గొన్నారు.

## వారసత్వ భూములపై విచారణ

### తహసీల్దార్ బి. అశోక్

**ప్రజాపక్షం/ కొండాపూర్:** వారసత్వ భూములపై సమగ్ర విచారణ జరిపి వెంటనే అమలు చేయడానికి సిద్దంగా ఉన్నామని కొండాపూర్ తహసీల్దార్ బి. అశోక్ తెలిపారు. కొండాపూర్ మండల పరిధిలోని గంగారం గ్రామానికి చెందిన సదాత్ బీ.తన భర్త షేక్ నబీ చనిపోవడంతో పౌతీ అర్జీ పెటుకున్నారు. సిహెచ్ కోనాపూర్ గ్రామానికి చెందిన మన్‌సాన్ పల్లి సుగుణమ్మ, తన భర్త సామ్యూల్ పేరుపై ఉన్న భూమి కొరకై అర్జీ పెట్టుకున్నారు. గారకూర్తి గ్రామానికి చెందిన బుర్జు కాడి దశరథ్ తన బార్య శంకరమ్మ చనిపోవడంతో ఆమె పేరుపైన ఉన్న భూమి మార్పు కొరకై దరఖాస్తు పెట్టుకున్నారు. ఈ యొక్క దరఖాస్తులను పరిశీలించి కొండాపూర్ తహసీల్దార్ బి. అశోక్ మంగళవారం రోజు గంగారం సిహెచ్ కోనాపూర్ ,గారకూర్తి గ్రామాలకు వెళ్లి విచారణ జరిపించారు. విచారణ అనంతరం దరఖాస్తు పట్టుకున్నటు వంటి అర్జీదారులకు చనిపోయినటు వంటి వారిపేరు పైన ఉన్నటు వంటి భూమిని అర్జీదారుల యొక్క పేరుపై అమలు చేస వెంటనే పట్టా పాస్ బుక్‌లు అందజేయడం జరిగిందని తెలియజేశారు.

## ఇంటర్ ఫలితాల్లో పాపన్నపేట 72 శాతం ఉత్తీర్ణత

ప్రజాపక్షం/పాపన్నపేట:నేడు విడుదల చేసిన ఇంటర్ ఫలితాల్లో పాపన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు 72 శాతం ఉత్తీర్ణత సాధించారు. సెకండ్ ఇయర్ ఫలితాలలో 178 మంది పరీక్ష వ్రాయగా 129 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇందులో జంగం తేజస్వి ని Bipc 945/1000 మార్కులు సాధించగా, పి.కృష్ణవేణి 943/1000 తో టాపర్ నిలిశారు. ఇక ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 169 మంది పరీక్ష వ్రాయగా 84 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయారు. సిఈసి పి.జ్యోతి 388/500, ఎంపిసి ఎస్.నకిరా 381/470, Bipc 381/440 తో టాపర్ గా నిలిశారు. వీరిని ప్రిన్సిపాల్ నర్సింలు, అధ్యాపకులు అభినందించారు.

## 16 వందల ఎకరాలలో పంట నష్టం

ప్రజాపక్ష,/జగదేవ్‌పూర్: జగదేవ్‌పూర్ మండలంలో సోమవారం ఈదురు గాలులతో కూడిన వడగండ్ల వర్షానికి 16వందల ఎకరాలలో పంట నష్టం జరిగినట్లు ఎఒ తెలిపారు. వడగండ్లు పడిన గ్రామాలలో మంగళవారం వ్యవసాయ, అర్టికల్చర్ అధికారులు పర్యాటించి పంట నష్టాన్ని అంచన వేశారు. జగదేవ్‌పూర్, పీర్లపల్లి, ధర్మారం, ఇటిక్యాల, అలీరాజిపేట, గొల్లపల్లి, కొండపూర్, మాందాపూర్, దౌలాపూర్ గ్రామాలలో 1295 ఎకరాలలో వరి, 190 ఎకరాలలో మొక్కజొన్న,105 ఎకరాలలో మామిడి,5 ఎకరాలలో కూరగాయాల పంటలకు తీవ్రనష్టం జరిగినట్లు తెలిపారు. పంట నష్టం నివేదిక జిల్లా వ్యవసాయాధికారులకు నివేదించనున్నట్లు ఆయన తెలిపారు. పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తక్షణ సాహాయం అందజేయాలని ఆయా గ్రామాల రైతులు కోరారు.

## దళారులకు ధాన్యాన్ని అమ్మకూడదు

ప్రజాపక్షం/కొహెడ: దళారులకు ధాన్యాన్ని అమ్మకూడదని మార్కెట్ కమిటీ చైర్మన్ నిర్మల అన్నారు.కొహెడ మండలంలోని తంగళ్లపల్లి, గుండారెడ్డిపల్లి, శనిగరం, బస్వాపూర్ గ్రామాల ఐకెపి వద్ద కొనుగోలు కేంద్రాలను కొహెడ మండల మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని నిర్మల జయరాజు స్థానిక నాయకులు రైతులు మార్కెట్ కమిటీ డైరెక్టర్లతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షం కారణంగా చేతికొచ్చిన పంట నష్టపోకుండా ప్రతి రైతు ఐకెపి సెంటర్‌కు తెచ్చిన వడ్లలను నిల్వ ఉంచుకోకుండా త్వరగా రైస్ మిల్లులకు తరలించి రైతుకు న్యాయం చేయాలన్నారు.రైతులకు వడ్లు తడవకుండా కవర్లు ఇవ్వాలని, కొనుగోలు అయిపోయిన వెంటనే రైతులకు ఇచ్చిన కవర్లను కార్యాలయంలో ఉంచాలన్నారు.

## అంగన్‌వాడీ సెంటర్‌లో గ్రాడ్యుయేషన్‌డే

ప్రజాపక్షం/ కొండాపూర్ :మండల పరిధిలోని చెర్ల గోపులారం అంగన్వాడి కేంద్రంల మంగళవారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన చిన్నారులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. అనంతరం గర్భిణీలకు శ్రీమంతాలు చేశారు. వచ్చే సంవత్సరం అంగన్వాడీ లో చేరే చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ విమల, అంగన్వాడీ టీచర్ అనసూయ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్ పాల్గొన్నారు. అనంతరం అంగన్వాడీ సెంటర్లో నిర్వహిస్తున్న సేవల గురించి తల్లి దండ్రులకు గ్రామస్థులకు వివరించారు.

## భూ భారతితో రైతుల భూ సమస్యలకు సత్వర పరిష్కారం



ప్రజాపక్షం/దుబ్బాక: భూ భారతితో రైతుల భూ సమస్యలను సత్వరమే పరిష్కారం లభిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన ఆర్ఓఆర్2025 చట్టంతో ఎంతోమంది రైతులకు మేలు చేకూరనుందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పేర్కొన్నారు. దుబ్బాక పట్టణం, అక్బర్‌పేటభూంపల్లి మండలంలో భూ భారతి చట్టం గురించి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు మాట్లాడుతూ రైతులు ఎన్నో ఏళ్లుగాభూ సమస్యల పరిష్కారానికై, అధికారుల చుట్టూ, కోర్టుల చుట్టూ తిరుగుతూ డబ్బులు, సమయాన్ని వృధా చేసుకోకవమే తప్ప సమస్యల పరిష్కారం కాక రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ప్రస్తుతం భూ భారతి చట్టం ద్వారా రైతులకు చేకూరే ప్రయోజనాల గురించి వివరించారు. కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ సదానందం, దుబ్బాక, అక్బర్‌పేటభూంపల్లి మండలాల తహశీల్దార్, మండల అధికారులు తదితరులు ఉన్నారు.

## అంకితభావంతో చేసిన సేవలే గుర్తింపు తెస్తాయి

ప్రజాపక్షం/కొండపాక: ఉద్యోగ సమయంలో అంకిత భావంతో చేసిన సేవలు ఎప్పటికి నిలిచిపోతాయని కుకునూరుపల్లి ఎంఈఓ బచ్చలి సత్తయ్య కొండపాక మార్కెట్ కమిటీ చైర్మన్ విరుపాక్ష శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.కుకునూరుపల్లి ప్రాథమిక పాఠశాల ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయురాలు ఇందిర ఉద్యోగ విరమణ సమావేశం పాఠశాల ఆవరణలో మంగళవారం జరిగింది.ఈ సందర్భంగా మాట్లడుతూ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇందిర 42 సంవత్సరాల ఉద్యోగ జీవితంలో ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దారని పేర్కొన్నారు.విధి నిర్వహణలో విద్యార్థులను క్రమశిక్షణతో అంకిత భావంతో విద్యార్థులను తీర్చిదిద్దిన తర్వాత ప్రయోజకులైతే ఆ ఉపాధ్యాయునికి కావాల్సింది మరి ఏది ఉండదన్నారు.ఉద్యోగ విరమణ ప్రతి ఉద్యోగికి ఉండడం సహజమని ఉద్యోగ సమయంలోనే మంచి భోధనను అందించి ఉన్నతులుగా తయారు చేయడం వృత్తి ధర్మమన్నారు. ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఇందిర కుటుంబ సభ్యులు మండలంలోని పాఠశాలల ఉపాధ్యాయులు ఇందిర దంపతులను ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయులు రామచంద్రం, శంకర్, రాణి, సత్యకృష్ణ, రవీందర్, పిఎసిఆర్ చైర్మన్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎస్ఎంఇ ర్యాంపు ప్రోగాంపై మహిళ్లకు అవగాహన

ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి:నీ హబ్ ద్వారా సంగారెడ్డి జిల్లా ఎస్‌హెచ్‌జి మహిళా పారిశ్రామిక వేత్తలకు ఎంఎస్ఎంఈ ర్యాంప్ ప్రోగ్రాంపైన అవగాహన కార్యక్రమం నిర్వహించింది. వర్డల్ బ్యాంక్ ,కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ ఎంఎస్ఎంఈ నిధులతో చేపడుతున్న ఈ ప్రోగ్రాం ద్వారా మహిళల ఆద్వర్యంలో నడుస్తున్న వ్యాపారాలు ఎంఎస్ఎంఈలకు బిజినెస్ యక్షలరేషన్ సపోర్ట్ అందనుంది. రెండు సంవత్సరాల పాటు కొనసాగనున్న ఈ ప్రోగ్రాం లో రాష్ట్ర వ్యాప్తంగా ఎంపికైన మహిళా పారిశ్రామికవేత్తలకు తమ బిజినెస్ అభివృద్ధిని వేగవంతం చేసుకొని తమ ఆదాయాన్ని పెంచుకునే అవకాశం లభిస్తుంది. దీనిలో బాధంగా టెక్స్టైల్స్ ఫుడ్ మాన్యుఫాక్చరింగ్ ,హస్తకళలు వంటి రంగాల్లోని వ్యాపారులకు బిజినెస్ నైపుణ్యాలపై శిక్షణ ప్రోడక్ట్ డెవలప్‌మెంట్ , డైవెర్సిఫికేషన్ బ్రాండింగ్ ,మార్కెట్ యాక్సెస్ క్రెడిట్ లింకేజ్ ఎక్స్పర్ట మెంటరింగ్‌మద్దతుఅందనుందని నీహబ్ డైరెక్టర్ జాహిద్ అక్తర్ షేక్ అసోసియేట్ డైరెక్టర్ ఉహ సజ్జ తెలిపారు. స్టూడెంట్స్ ప్రొగ్రాం ఒరియేంటేషన్: ఈ కార్యక్రమంలో యువ విద్యార్థులకు కోసం స్కిల్ డెవలప్మెంట్ ,కేరియర్, రెడీనెస్ కోసం నీ హబ్ నిర్వహిస్తున్న ఈ లీవ్ క్యాంపస్ ప్రిణ్యూర్ ప్రోగ్రామ్స్ పైన వివరించారు. అలాగే ప్రోగ్రాం యొక్క పోస్టర్ లాంచ్ చేశారు. కాగా కలెక్టరేట్ లో నిర్వహించిన బూట్క్యాంప్‌లో ఈ ప్రోగ్రాం పైన అవగాహన కల్పించి వారి నుంచి దరఖాస్తులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ ,డిఎం ,డిఐసి, పిడి మెప్మా, అడిషనల్ డిఆర్‌డిఓ నీహబ్ టీమ్ పాల్గొన్నారు.

## పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతిఒక్కరు కృషిచేయాలి

సిద్దిపేట మున్సిపల్ చైర్మన్ మంజుల రాజనర్సు



ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి : సిద్దిపేట జిల్లా కేంద్రంలోని 7వ వార్డులో అండర్ డ్రైనేజీ వ్యవస్థ పనులను మున్సిపల్ చైర్మన్ కడవేర్గు మంజుల రాజనర్సు ప్రారంభించారు. మున్సిపల్ చైర్మన్ మంజుల రాజనర్సు మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషిచేయాలన్నారు. పట్టణాన్ని క్లీన్ అండ్‌గా తీర్చిదిద్దాలన్నారు. పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చాలవరకు పూర్తయినాయన్నారు. నాణ్యత ప్రమాణంగా పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు.

**పిహెచ్‌సి పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్**

పట్టణంలోని 8వ వార్డులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అభివృద్ధి పనులను మున్సిపల్ చైర్మన్ మంజుల రాజనర్సు, వైస్ చైర్మన్ జంగిటి కనకరాజుతో కలిసి పరిశీలించారు. పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. బాల వికాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చే సిన మంచి నీటి శుద్ధి ట్యాంకును చైర్మన్ మంజుల రాజనర్సు ప్రారంభించారు. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, కౌన్సిలర్ శ్రీదేవి బుచ్చిరెడ్డి, ఎతం పృధ్వీ, మాజీ చైర్మన్ రాజనర్సు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## శెట్టిపల్లి కొనుగోలు కేంద్రం అదనపు కలెక్టర్ తనిఖీ

ప్రజాపక్షం/వెల్దుర్తి:రైతులు కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ధాన్యాన్ని తాలు లేకుండా యంత్రాల ద్వారా శుభ్రం చేసి తూకం వేయించాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ రైతులకు సూచించారు. మంగ ళవారం వెల్దుర్తి మండల పరిధిలోని శెట్టిపల్లి గ్రామంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు ధాన్యాన్ని శుభ్రం చేయడానికి పరిశీలించి రైతులతో మాట్లాడారు. ధాన్యాన్ని శుభ్రం చేయడం వల్ల రైతులకు లాభం కలుగుతుందని పాల్గొన్న ధాన్యాన్ని తూకం వేస్తే లారీ ధాన్యానికి 8 నుంచి 10,000 వరకు నష్టం వస్తుందన్నారు. ప్రతి ఒక్క రైతు ధాన్యాన్ని ఆరబోసి కాలు లేకుండా శుభ్రం చేసి కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. జిల్లాలో 489 దాన్ని కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని, ఇప్పటికే చాలా కొనుగోలు కేంద్రాలలో దాన్యం తూకం నిర్వహిస్తున్నారని, మరికొన్ని కేంద్రాలకు అమాలీలు ఆలస్యంగా రావడం వలన దాన్యం తూకం ప్రారంభమవుతుందని అన్నారు. అన్ని కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈడ తాగు నీటి వసతి కల్పించాలని కేంద్రాల నిర్వాహకులకు ఆదేశించామన్నారు. తహసిల్దార్ కృష్ణ, ఏపీఎం శంకరయ్య, ఆర్ఐ నర్సింగ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కత్తితో దాడి... వ్యక్తికి గాయాలు

ప్రజాపక్షం/వెల్దుర్తి:వెల్దుర్తి వ్యవసాయ పొలం విషయంలో ఉన్న పాత కక్షలతో ఖుర్భుతో దాడి చేసిన ఘటనలో వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన వెల్దుర్తి పంచాయతీ ఎలుక పల్లి గ్రామంలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. వెల్దుర్తి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన స్థానిక జయరాములు కానుక రవిలకు వ్యవసాయ భూముల విషయంలో పాత కక్షలు ఉన్నాయి. దీంతో సోమవారం రాత్రి రవి జయ రాములు ఇంటికి వెళ్లి అతనిపై కత్తితో దాడి చేయగా జయరాములు కు గాయాలయ్యాయి. చింత నిమిత్తం వెల్దుర్తిలోని ఓ ప్రైవేటు దావఖానలో తీసుకెళ్లిన కుటుంబ సభ్యులు మంగళవారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. జయరాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## వడ్ల కుప్పను ఢీకొన్న ద్విచక్ర వాహనం

ప్రజాపక్షం/కొండపాక: కొండపాక మండలం మర్పడగ శివారులో రైస్‌మిల్ వద్ద ధాన్యం కుప్పలను ఢీకొని ఒక వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే మండలంలోని సిరసనగండ్ల గ్రామానికి చెందిన బాబు అనే వ్యక్తి మోటర్ సైకిల్ పై సిద్దిపేట నుంచి గ్రామానికి వెళుతున్న క్రమంలో అదుపు తప్పి రోడ్డుపై పోసిన ధాన్యం కుప్పలపై దూసుకెళ్లి కింద పడితీవ్ర గాయాలకు గురయ్యాడు.సమాచారం తెలుసుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది శ్రీకాంత్ రమేష్ చేరుకొని ప్రథమ చికిత్స చేసి సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు.

## నీటిలో మునిగి వ్యక్తి మృతి



ప్రజాపక్షం/కొమురవెల్లి: కొమురవెల్లి గ్రామానికి చెందిన గొల్ల పల్లి కనకయ్య వయస్సు 50 సంవత్సరాలు ఈత కోసం కొమురవెల్లిలో గల పెద్దబావిలోకి వెళ్లి ప్రమాదవశాత్తు మరణించాడు. విషయం తెలుసుకున్న కొమురవెల్లి ఎస్ఐ రాజు గౌడ్ స్థానికుల సహకారంతో మృతదేహాన్ని వెలికి తీశారు.మృతుడికి భార్య ముగ్గురు కుమారులు ఉన్నారు.

## చెరువులో మునిగి యువకుడి మృతి

ప్రజాపక్షం/దుబ్బాక:ం చెరువులో మునిగి యువకుడు మృతి చెందిన సంఘటన దుబ్బాక మండలం కమ్మర్‌పల్లి పెద్ద చెరువులో చోటు చేసుకుంది. దుబ్బాక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... పెద్దచీకోడు గ్రామానికి చెందిన తౌడ బాబు(22) తన మిత్రులతో కలిసి కమ్మర్‌పల్లి గ్రామశివారులోని పెద్ద చెరువులోకి ఈత కోసం వెళ్లారు. చెరువులో ఈత కొడుతూ చాలా దూరం వెళ్లి నీటిలో మునిగిపోయాడు. గమనించిన స్నేహితులు బాబును చెరువులో నుండి బయటకు తెచ్చి చూడగా మృతి చెందాడు. మృతుడి తండ్రి ఏగొండ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గంగరాజు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వంద పడకల ఆసుపత్రికి తరలించారు.

## ఇంటర్‌లో ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ మోడల్ స్కూల్ విద్యార్థులు

ప్రజాపక్షం/కొండపాక:ఇంటర్ ఫలితాల్లో కొండపాక మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు.ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 90 శాతం మొదటి సంవత్సరం విద్యార్థులు 70 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ యజ్ఞశ్రీ తెలిపారు.ఇంటర్ రెండవ సంవత్సరం ఎంపీసీలో ఎర్ర నికిత 907 మార్కులు, బైపీసీలో సున్నపు అర్చన 959 మార్కులు, సీఈసీలో దొడ్డి ఆదిత్య 851, ఎంఈసీలో జయశ్రీ 851 మార్కులతో మండల టాపర్లుగా నిలిచారని పేర్కొన్నారు.ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో శ్రావ్య 456. బైపీసీలో చౌదర్పల్లి అశ్విని 392, మన్నే స్పందన సీఈసీలో 474 మార్కులు సాధించి కళాశాల టాపరులుగా నిలిచారని పేర్కొన్నారు.

## కొనుగోలు కేంద్రాల ప్రారంభం

ప్రజాపక్షం/శివ్వంపేట : శివ్వంపేట మండలంలోని పాంబండ, పోతులబొగుడ, కొత్తపేట, తాళ్లపల్లితండా, మల్లుపల్లి, శివ్వంపేట గ్రామాలలో మంగళవారం పిఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను పిఏసీఎస్ చైర్మన్ వెంకటరాంరెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ సుహాసినిరెడ్డితో కలిసి ప్రారంభించారు.